

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 396 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 19 ఏప్రిల్ 2025 | వెల : 4/-



మీరు పనులు చేయకపోతే..

## న్యాయ వ్యవస్థ చూస్తూ కూర్చోవాలా?

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ చేసిన వ్యాఖ్యలపై ఎంపీ, సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ కౌంటర్

2



## మే ఒకటి నుంచి శాటిలైట్ టోల్ వసూలు?

- క్లారిటీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం!
- ఫాస్టాగ్ ఆధారిత టోల్ విధానం స్థానంలో శాటిలైట్ టోల్ విధానాన్ని అమలు చేయనున్నట్లుగా పెద్ద ఎత్తున ప్రచారం

2



## 'రోహిత్ వేముల' చట్టాన్ని తీసుకురండి

- విద్యా వ్యవస్థలో కులం పేరుతో దూషణలకు చెక్ పదాలంటే ఒక బలమైన చట్టాన్ని తీసుకురావాలి
- ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ

2

# డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామి




- తెలంగాణలో భారీ పెట్టుబడులకు ఒప్పందం
- హైదరాబాద్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం
- ఎన్‌టీటీ డేటా, నెయిసా సంయుక్తంగా రూ.10,500 కోట్ల పెట్టుబడులు
- టోక్యో నుంచి చాలా నేర్చుకున్నా: జపాన్ రోడ్‌షోలో రేవంత్ రెడ్డి
- హైదరాబాద్ అభివృద్ధి కోసం నేర్చుకున్నానన్న రేవంత్ రెడ్డి
- భారత్-జపాన్ కలిసి ప్రపంచానికి అద్భుతమైన భవిష్యత్తుని నిర్మించుదామని పిలుపు
- జపాన్ పర్యటనలో పలు దిగ్గజ కంపెనీలతో రేవంత్ రెడ్డి బృందం భేటీ

హైదరాబాద్

తెలంగాణ రాజధాని హైదరాబాద్ అభివృద్ధికి జపాన్ రాజధాని టోక్యో నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జపాన్ పర్యటనలో ఉన్న ఆయన టోక్యోలో నిర్వహించిన భారత్-జపాన్ భాగస్వామ్య రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారత్, జపాన్ దేశాలు కలిసి ప్రపంచానికి ఒక అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. జపాన్ పర్యటనలో రేవంత్ రెడ్డి బృందం పలు దిగ్గజ కంపెనీలతో సమావేశమైంది. వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని జపాన్ పారిశ్రామికవేత్తలను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రంలో ఆయా రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. లైఫ్ సైన్సెస్, జీసీసీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లు తెలిపారు. - మిగతా3లో



మీకు ఒక పార్టీ అండ కావాలి..

## ఇప్పుడు ఎవరు ప్రేమ కావాలి?

- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్
- ప్రతీసారి ముస్లింలు, మజ్లీస్ మాత్రమే అంటూ కాలయాపన చేయడమే తప్పా రాష్ట్రానికి ఏమైనా ప్రయోజనం చేకూర్చారా
- కిషన్ రెడ్డి.. ఒక కిస్మత్ రెడ్డి అంటూ సెటైర్లు
- బలం లేనప్పుడు పోటీకి దిగి మిగతా పార్టీలపై ఎందుకు విమర్శలు చేస్తున్నారు
- 'ప్రతీ ఎన్నికల్లో ఏదో ఒక పార్టీ అండతో గెలుస్తారు. కిషన్ రెడ్డి రాజకీయ జీవితంలో తెలంగాణ కు పైసా రూపాయి లాభం అయినా జరిగిందా?

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ప్రతీసారి ముస్లింలు, మజ్లీస్ మాత్రమే అంటూ కాలయాపన చేయడమే తప్పా రాష్ట్రానికి ఏమైనా ప్రయోజనం చేకూర్చారా - మిగతా3లో

## హైదరాబాద్‌లో కుండపోత వర్షం

- హైదరాబాద్‌లో ఉరుములు, మెరుపులతో వర్షం
- అబిడ్స్, నాంపల్లి, బంజారాహిల్స్ సహా పలు ప్రాంతాల్లో వర్షం
- నగరంలో జలమయమైన రహదారులు
- నగర కూడళ్లలో ట్రాఫిక్ జామ్‌తో వాహనదారుల ఇబ్బందులు



3



వారు బెయిల్ తెచ్చుకున్న

## నిందితులు

- నేషనల్ హెరాల్డ్ ఆస్తులను కాజేసేందుకు డూప్లికేట్ గాంధీ కుటుంబం చేసిన కుట్ర
- యూపీఏ హయాంలోనే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి
- అరెస్ట్ కాకుండా బెయిల్ తెచ్చుకున్న నిందితులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ
- రాహుల్ స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్ పేరుతో ఫోర్త్ సిటీకి చెందిన 50 వేల కోట్ల ఆస్తులను కాజేసే కుట్ర
- కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్

వివరాలు 3లో..

## మూడు పార్టీలు కలిసి పని చేస్తున్నాయి

- కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలు ఒక్కటే
- ఎంఐఎంకు ఆ పార్టీలు జీ హుజూరంటున్నాయి : కిషన్ రెడ్డి
- ఈ మూడు పార్టీలు కలిసి తెలంగాణను ముంచే ఎత్తుగడలు వేస్తున్నాయి
- స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎందుకు పోటీ చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలి
- మజ్లిస్ పార్టీకి వంగి వంగి సలాం కొడుతున్న రాహుల్ గాంధీ, కేసీఆర్‌లకు బీజేపీని విమర్శించే నైతిక హక్కు లేదు



హైదరాబాద్

కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి మరోసారి మండిపడ్డారు. ఈ మూడు పార్టీలు కలిసి తెలంగాణను ముంచే ఎత్తుగడలు వేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ప్రజలను దోపిడీ చేసి.. ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడి.. ప్రజల రక్తం తాగిన మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు జీ హుజూరంటున్నాయని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం బేగంపేట హరిత ప్లాజాలో జరిగిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాక సమావేశంలో కేంద్ర మంత్రి - మిగతా3లో

## తువాలులో చారిత్రక ఘట్టం... దేశపు తొలి ఏటీఎం ప్రారంభించిన ప్రధాని

- పసిఫిక్ దీవి తువాలులో తొలి ఏటీఎం కేంద్రం ఏర్పాటు
- ప్రారంభోత్సవానికి స్వయంగా హాజరైన ప్రధాని ఫెలెటి టెయో
- దేశ చరిత్రలో ఇది కీలక మైలురాయి అని వెల్లడి
- సముద్ర మట్టం పెరుగుదలతో దేశం కనుమరుగయ్యే ప్రమాదం
- సంస్కృతి పరిరక్షణకు డిజిటల్ దేశంగా మారే ప్రయత్నాలు

2




## అమిత్ షా కాదు.. ఏ షా కూడా తమిళనాడును పాలించలేడు

- ఢిల్లీలోని ఏ శక్తి కూడా దక్షిణాది రాష్ట్రాన్ని ఎప్పటికీ పాలించలేదు
- 'నేను ఆయన (అమిత్ షా)కు సవాలు విసురుతున్నా
- ఢిల్లీ ముందు తమిళనాడు ఎన్నటికీ లొంగదు
- ఈడీ దాడులతో నేతలను భయపెట్టడం, పార్టీని విచ్ఛిన్నం చేసే ఫార్ములాలు తమిళనాడులో పని చేయవు
- తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్



2

# తువాలులో చారిత్రక ఘట్టం... దేశపు తొలి ఏటీఎం ప్రారంభించిన ప్రధాని

పసిఫిక్ మహాసముద్రంలోని చిన్న ద్వీప దేశం తువాలులో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. దేశ చరిత్రలోనే మొట్టమొదటి ఏటీఎం (ఆటోమేటెడ్ టెల్లర్ మెషీన్) సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. ఈ అరుదైన కార్యక్రమానికి ఆ దేశ ప్రధాని ఫెలెటి టెయో స్వయంగా హాజరై, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం విశేషం. ఏప్రిల్ 15న జరిగిన ఈ ప్రారంభోత్సవం, తువాలు దేశానికి ఒక గొప్ప విజయంగా నిలిచింది. ఆస్ట్రేలియా, హవాయి మధ్య ఉన్న తొమ్మిది దీవుల సమూహమే తువాలు. సుమారు 11,200 మంది జనాభా, కేవలం 10 చదరపు మైళ్ల విస్తీర్ణంతో ఇది ప్రపంచంలోని అతి చిన్న దేశాలలో ఒకటిగా ఉంది. ఇన్నాళ్లకు ఇక్కడ తొలి ఏటీఎం ఏర్పాటు కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేశ ప్రధాని ఫెలెటి టెయో మాట్లాడుతూ, ఇది దేశ చరిత్రలో చెప్పుకోదగ్గ మైలురాయి అని పేర్కొన్నారు. మార్పునకు ఇది కీలకమైన ముందడుగు అని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. నేషనల్ బ్యాంక్ ఆఫ్ తువాలుకు పసిఫిక్ టెక్నాలజీ లిమిటెడ్ సంస్థ సాంకేతిక సహకారం అందించి ఈ ఏటీఎంను ఏర్పాటు చేసింది. మరో వైపు, తువాలు తీవ్రమైన పర్యావరణ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. పెరుగుతున్న సముద్ర మట్టాల కారణంగా దేశ భూభాగం క్రమంగా కనుమరుగవుతోంది. ఇప్పటికే రాజధాని ప్రాంతంలోని 40 శాతం మేర సముద్రంలో కలిసిపోయిందని నివేదికలు చెబుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ దశాబ్దం చివరి నాటికి దేశం పూర్తిగా నీట మునిగిపోయే




ప్రమాదం ఉందని, గ్లోబల్ వార్మింగ్‌కు బలయ్యే తొలి దేశంగా తువాలు నిలవనుందని పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ విపత్కర పరిస్థితుల నేపథ్యంలో, తమ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు తువాలు ప్రభుత్వం రెండేళ్ల క్రితమే ఒక కీలక నిర్ణయం తీసుకుంది. దేశాన్ని డిజిటల్ రూపంలో భద్రపరిచేందుకు, 'డిజిటల్ నేషన్'గా మారేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. భౌతికంగా తువాలు కనుమరుగైనా, మెటావర్స్ వంటి అధునాతన సాంకేతికత ద్వారా తమ దేశ ప్రకృతి అందాలను, ప్రజల జీవనశైలిని ప్రపంచ పర్యాటకులు వీక్షించేలా ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో, దేశంలో తొలి ఏటీఎం ఏర్పాటు కావడం, డిజిటల్ దిశగా పడుతున్న అడుగుల్లో ఒకటిగా భావిస్తున్నారు.

# అమిత్ షా కాదు.. ఏ షా కూడా తమిళనాడును పాలించలేడు

**చెన్నై:** తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ బీజేపీపై మండిపడ్డారు. ఢిల్లీలోని ఏ శక్తి కూడా దక్షిణాది రాష్ట్రాన్ని ఎప్పటికీ పాలించలేదని అన్నారు. అమిత్ షా కాదు, ఏ షా కూడా తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటు చేయలేడంటూ బీజేపీని సవాల్ చేశారు. తిరువళ్లూరు జిల్లాలో జరిగిన బహిరంగ కార్యక్రమంలో సీఎం ఎంకే స్టాలిన్ మాట్లాడారు. అన్నాడీఎంకేతో బీజేపీ పొత్తు నేపథ్యంలో 2026 ఎన్నికల్లో తమిళనాడులో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలను ఆయన కొట్టిపారేశారు. 'నేను ఆయన (అమిత్ షా)కు సవాలు విసురుతున్నా. ఢిల్లీ ముందు తమిళనాడు ఎన్నటికీ లొంగదు. ఒక్క అమిత్ షా మాత్రమే కాదు, ఏ షా కూడా తమిళనాడును పాలించలేరు' అని అన్నారు. కాగా, బీజేపీ ఎన్నికల వ్యూహాలను సీఎం స్టాలిన్ తోసిపుచ్చారు. ఈడీ దాడులతో



నేతలను భయపెట్టడం, పార్టీని విచ్ఛిన్నం చేసే ఫార్ములాలు తమిళనాడులో పని చేయవని అన్నారు. 'మీరు కలిగించే అన్ని అడ్డంకులను చట్టబద్ధంగా మేం విచ్ఛిన్నం చేస్తాం. మిమ్మల్ని మీరు మోసం చేసుకోకండి. 2026లో మళ్లీ ద్రవిడ నమూనా ప్రభుత్వమే ఏర్పడుతుంది' అని అన్నారు. మరోవైపు తమిళనాడు ఎప్పుడూ ఢిల్లీ నియంత్రణలో లేదని, అలా ఉండబోదని సీఎం స్టాలిన్ స్పష్టం చేశారు. 'ఢిల్లీ ముందు తలవంచడానికి మేం బానిసలం కాదు. ముత్తువేల్ కరుణానిధి స్టాలిన్ జీవించి ఉన్నంత వరకు మీ ప్రణాళికలు పనిచేయవు' అని అన్నారు. తాము అడిగేవి కేకలు కాదని తమిళనాడు హక్కులని చెప్పారు. 'నేను సీటు కోసం ఎవరి ముందు ఏడవను లేదా మోకాళ్లపై పడను' అని ప్రధాని మోదీకి కౌంటర్ ఇచ్చారు. కాగా, ఆత్మగౌరవం, ధైర్యం, గర్వంతో తమ భూమి నిండి ఉన్నదని స్టాలిన్ అన్నారు. 'ఇక్కడ ఒక్కడిని బెదిరించి, పొత్తులు పెట్టుకుని మీరు గెలువగలరా? మీకు కావాల్సిన వారందరినీ తెచ్చుకోండి.. చూద్దాం' అంటూ బీజేపీకి సవాల్ విసిరారు.

# మస్క్ గురించి పుతిన్ ఆసక్తికర వ్యాఖ్యలు

**ఆశ్చర్యపోతున్న విశ్లేషకులు!**


**ఎలాన్ మస్క్‌ను ప్రశంసించిన రష్యా అధ్యక్షుడు పుతిన్**

**సోవియట్ అంతరిక్ష మార్గదర్శకుడు సెర్గీ కొరోలెవ్‌తో పోలిక**

**అంగారక గ్రహంపై మస్క్ ప్రణాళికలను ప్రస్తావించిన పుతిన్.**

**మస్క్ లాంటి వ్యక్తులు అరుదని, వారి ఆలోచనలు గొప్పవని వ్యాఖ్య.**

టెస్లా, స్పేస్ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్‌పై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అనూహ్యంగా ప్రశంసల వర్షం కురిపించారు. మస్క్‌ను సోవియట్ యూనియన్ అంతరిక్ష ప్రయోగాల ఆద్యుడు, ప్రముఖ ఇంజనీర్ సెర్గీ కొరోలెవ్‌తో పోల్చడం విశేషం. తీవ్రమైన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఉక్రెయిన్ వివాదంపై మస్క్ చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తుతున్న తరుణంలో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రష్యా అంతరిక్ష విధానంపై విద్యార్థులతో జరిగిన ఒక సమావేశంలో పుతిన్ మాట్లాడుతూ ఎలాన్ మస్క్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. అంగారక గ్రహంపై కాలనీ ఏర్పాటు చేయాలనే మస్క్ ప్రతిష్టాత్మక లక్ష్యాలను పుతిన్ గుర్తించారు. "అమెరికాలో ఒక వ్యక్తి ఉన్నారు, ఆయనకు అంగారక గ్రహం అంటే తీవ్రమైన ఆసక్తి అని చెప్పవచ్చు. మానవాళిలో ఇలాంటి వ్యక్తులు చాలా



అరుదుగా కనిపిస్తారు. వారు ఒక నిర్దిష్టమైన ఆలోచనతో నిమగ్నమై ఉంటారు. ఈరోజు వారి ఆలోచనలు నమ్మశక్యంగా అనిపించకపోయినా, కాలక్రమేణా అవి తరచుగా వాస్తవ రూపం దాలుస్తాయి" అంటూ మస్క్‌ను ఉద్దేశించి పుతిన్ వ్యాఖ్యానించినట్లు రష్యా ప్రభుత్వ వార్తా సంస్థ టాస్ వెల్లడించింది. కాగా, ఒక ప్రముఖ పాశ్చాత్య పారిశ్రామికవేత్త పట్ల రష్యా అధినేత ఇలాంటి సానుకూల వ్యాఖ్యలు, ముఖ్యంగా అభినందన పూర్వక వ్యాఖ్యలు చేయడం అరుదని విశ్లేషకులు భావిస్తున్నారు. స్పేస్ఎక్స్ సీఈఓగా ఎలాన్ మస్క్ వాణిజ్య అంతరిక్ష పోటీలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. పునర్వినియోగ రాకెట్ టెక్నాలజీని అభివృద్ధి చేయడం, నాసా వంటి సంస్థలకు కీలక భాగస్వామిగా మారడం, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి మానవసహిత యాత్రలను విజయవంతంగా నిర్వహించడం వంటి ఘనతలు సాధించారు. అంగారక గ్రహంపై మానవ ఆవాసాలు ఏర్పాటు చేయాలనేది ఆయన చిరకాల స్వప్నం. అయితే, పుతిన్ ఈ ప్రశంసలు చేయడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా మస్క్‌ను 'ఒక అసాధారణ వ్యక్తి' అని అభివర్ణించారు. కానీ, ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో తాజా వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేసినప్పటి నుంచి, మస్క్ చేసిన కొన్ని వ్యాఖ్యలు మాస్కోకు అనుకూలంగా ఉన్నాయనే విమర్శలు వచ్చాయి. ఆయన ప్రతిపాదించిన శాంతి ప్రణాళికలు రష్యా ప్రయోజనాలను కాపాడేలా ఉన్నాయని కొందరు విమర్శించారు. అంతేకాకుండా, స్పేస్ఎక్స్‌కు చెందిన స్టార్‌లింక్ ఉపగ్రహ నెట్‌వర్క్ కూడా భౌగోళిక రాజకీయ చర్చల్లో కేంద్ర బిందువుగా మారింది. ఈ నేపథ్యంలో పుతిన్ ప్రశంసలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# అధికారులకు హోలీ పార్టీ ఇచ్చి, బిల్ రాష్ట్ర ప్రభుత్వానికి పంపిన సీఎస్!

**హిమాచల్ ప్రదేశ్ చీఫ్ సెక్రటరీ ప్రభోద్ సక్సేనా హోలీ పార్టీ బిల్లుపై వివాదం**

**ఐఏఎస్ అధికారులు, వారి కుటుంబాల విందుకు రూ.1.22 లక్షల ఖర్చు**

**బిల్లును చెల్లింపు కోసం సాధారణ పరిపాలన విభాగానికి పంపిన వైనం!**

**ఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బీజేపీ డిమాండ్.**

హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (చీఫ్ సెక్రటరీ) ప్రభోద్ సక్సేనా తీరు తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఆయన ఐఏఎస్ అధికారులు, వారి కుటుంబ సభ్యుల కోసం హోలీ సందర్భంగా ఏర్పాటు చేసిన విందుకు అయిన ఖర్చును ప్రభుత్వ ఖజానా నుంచి చెల్లించాలని కోరడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సక్సేనా మార్చి 31న సీఎస్ ఆ పదవీ విరమణ చేయాల్సి ఉండగా, ఆరు నెలల పొడిగింపు పొందిన సక్సేనా, మార్చి 14న సిమ్లాలోని ప్రభుత్వ ఆధ్వర్యంలోని హోటల్ హాలిడే హోమ్‌లో ఈ విందు ఏర్పాటు చేశారు.



దీనికి అయిన రూ.1.22 లక్షల బిల్లును చెల్లింపు కోసం సాధారణ పరిపాలన విభాగానికి పంపినట్లు సమాచారం. ఈ బిల్లు వివరాలు చూస్తే, 77 మంది ఐఏఎస్ అధికారులు, వారి కుటుంబ సభ్యుల భోజనానికి ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున, 22 మంది డ్రైవర్ల భోజనానికి ఒక్కొక్కరికి రూ.585 చొప్పున ఖర్చయింది. వీటితో పాటు ట్యాక్సీ ఛార్జీల కింద రూ.11,800, పన్నులు మరియు ఇతర ఛార్జీల కింద రూ.22,350 కలిపి మొత్తం రూ.1.22 లక్షల బిల్లును రూపొందించారు. ఇది అధికారిక విందా లేక వ్యక్తిగత పార్టీనా అని సాధారణ పరిపాలన విభాగం కార్యదర్శి రాజేష్ శర్మను ప్రశ్నించగా, దీనికి చీఫ్ సెక్రటరీనే సరైన సమాధానం చెప్పగలరని ఆయన బదులిచ్చారు. మరి రూ.1.22 లక్షల బిల్లు ఎవరు చెల్లిస్తారని అడగ్గా, "తుది అధికారం ఆదేశాల మేరకే చెల్లింపులు జరుగుతాయి. మీరు చీఫ్ సెక్రటరీనే అడగాలి" అని ఆయన పేర్కొన్నారు.

**ఇది స్పష్టమైన ఉల్లంఘన... విచారణకు బీజేపీ డిమాండ్**

ప్రభుత్వ నిధులతో చీఫ్ సెక్రటరీ ప్రభోద్ సక్సేనా హోలీ పార్టీ నిర్వహించారన్న ఆరోపణలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. మాజీ మంత్రి, బీజేపీ ఎమ్మెల్యే బిక్రమ్ ఠాకూర్ గురువారం మాట్లాడుతూ, ఇది ప్రజాస్వామ్య విలువలు, నైతిక ప్రమాణాలు, పరిపాలనా మర్యాదలను స్పష్టంగా ఉల్లంఘించడమే అని అన్నారు. రాష్ట్రం ఇప్పటికే లక్ష కోట్ల రూపాయల అప్పుల్లో ఉందని, ఇలాంటి తరుణంలో ప్రభుత్వం, బ్యూరోక్రసీ సామాన్యుల కష్టాలను పట్టించుకోకుండా విలాసాలకు పాల్పడటం దారుణమని విమర్శించారు. ఈ ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## 'మీరు పనులు చేయకపోతే.. న్యాయ వ్యవస్థ చూస్తూ కూర్చోవాలా?'




**న్యూఢిల్లీ:** రాష్ట్రపతిని ఆదేశించే అధికారం న్యాయ వ్యవస్థకు లేదని , సుప్రీంకోర్టు సూపర్ పార్లమెంట్‌గా వ్యవహరించవద్దని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ చేసిన వ్యాఖ్యలపై ఎంపీ, సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ కౌంటరిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిర్దేశించబడిన పనులను ఆయా శాఖలు సరిగా చేయలేని పక్షంలో న్యాయవ్యవస్థ అనేది చూస్తూ కూర్చోదని స్పష్టం చేశారు. ఈ రోజు(శుక్రవారం) ప్రెస్ కాన్ఫరెన్స్ లో మాట్లాడిన కపిల్ సిబాల్.. 'కార్యనిర్వాహక శాఖ తన పని తాను చేయకపోతే జోక్యం చేసుకునే హక్కు న్యాయవ్యవస్థకు ఉంది. అది ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థకు కల్పించబడిన స్వతంత్ర హక్కు. కార్యనిర్వాహక శాఖ దాని పని అది చేయకపోతే అప్పుడు న్యాయవ్యవస్థ కచ్చితంగా జోక్యం చేసుకుంటుంది. అది కోర్టులకు కల్పించబడ్డ ప్రాథమిక హక్కు. ఈ దేశంలోని ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థ అనేది స్వతంత్రంగా పని చేస్తుంది' అని పేర్కొ?న్నారు. 'ఉప రాష్ట్రపతి వ్యాఖ్యలు నన్ను దిగ్భ్రాంతికి, ఆశ్చర్యానికి గురి చేశాయి. ప్రస్తుత రోజులల్లో దేశంలో ఎవరైనా దేనిపైనైనా నమ్మకం ఉంచుతున్నారంటే అది న్యాయవ్యవస్థే. మన దేశంలో రాష్ట్రపతికి పెద్దగా ప్రాధాన్యత ఉండదు. నామమాత్రంగానే వ్యవరిస్తారు. కేవలం క్యాబినెట్ సలహాలతోనే రాష్ట్రపతి ముందుకు వెళతారు. అంతేకానీ ఇక్కడ రాష్ట్రపతికి ఎటువంటి వ్యక్తిగత అధికారాలు లేవు' అని కపిల్ సిబాల్ స్పష్టం చేశారు.

**జగదీప్ ధన్‌ఖడ్ ఏమన్నారంటే..**

రాష్ట్రపతిని ఆదేశించే అధికారం న్యాయ వ్యవస్థకు లేదని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు సూపర్ పార్లమెంట్‌గా వ్యవహరించవద్దని. ప్రజాస్వామ్య వ్యవస్థలపై సుప్రీంకోర్టు అణు క్షిపణి ప్రయోగించాలనుకోవడం సమంజసం కాదన్నారు. పరిశీలన కోసం రాష్ట్ర గవర్నర్లు పంపించిన బిల్లులపై నిర్ణయం తీసుకొనే విషయంలో రాష్ట్రపతికి గడువు నిర్దేశిస్తూ ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశాలివ్వడం పట్ల జగదీప్ ధన్‌ఖడ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. ఇది నిజంగా ఆందోళనకరమని అన్నారు. ఇలాంటి పరిణామం కోసం మనం ప్రజాస్వామ్య వ్యవస్థను ఏర్పాటు చేసుకోలేదన్నారు. సుప్రీంకోర్టుకు అలాంటి ఆదేశాలిచ్చే అధికారం ఎక్కడిదని ఆక్షేపించారు. గురువారం రాజ్యసభలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శాసన, కార్యనిర్వాహక వ్యవస్థ చేయాల్సిన పనులను న్యాయ వ్యవస్థ చేయాలనుకోవడం ఏమిటని ప్రశ్నించారు. అసలు మనం ఎక్కడికి వెళ్తున్నాం? ఈ దేశంలో ఏం జరుగుతోంది? అని నిలదీశారు.

## మే ఒకటి నుంచి శాటిలైట్ టోల్ వసూలు?



దేశవ్యాప్తంగా మే ఒకటి నుంచి శాటిలైట్ టోల్ వసూలు చేయనున్నట్లు వచ్చినట్లు వార్తలపై కేంద్రం స్పందించింది. ఈ విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ శుక్రవారం స్పష్టం చేసింది. అయితే, ప్రస్తుతం ఉన్న ఫాస్టాగ్ ఆధారిత టోల్ విధానం స్థానంలో శాటిలైట్ టోల్ విధానాన్ని అమలు చేయనున్నట్లుగా పెద్ద ఎత్తున ప్రచారం ఈ క్రమంలో కేంద్ర రహదారుల మంత్రిత్వశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. టోల్ ప్లాజాల వద్ద వాహనాలు ఆపాల్సిన అవసరం లేకుండా ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ విధానాన్ని తొలుత ఎంపిక చేసిన టోల్‌ప్లాజాల వద్ద ఫిక్స్ చేస్తారు.

ఇందులో ఏఎన్‌పీఆర్‌తో పాటు ఫాస్టాగ్‌ని కలిపి సేవలందిస్తారు. అంటే ఏఎన్‌పీఆర్ కెమెరాలు వాహనం నంబర్ ప్లేట్లను గుర్తిస్తే.. వాహనాలను నిలపాల్సిన అవసరం లేకుండానే ఫాస్టాగ్ రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ ద్వారా టోల్‌ని వసూలు చేయనున్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఈ-నోటీసులు జారీ చేయనున్నారు. ఫాస్టాగ్ రద్దు, పెనాల్టీలు విధించనున్నారు. అయితే, ఎప్పటి నుంచి అమలు చేయనున్నారనే విషయంపై కేంద్రం స్పష్టత ఇవ్వలేదు. అయితే, టోల్ ప్లాజాల వద్ద వాహనాలు ఆగాల్సిన అవసరం లేకుండా.. ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు కొత్త వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్లు మంత్రిత్వశాఖ పేర్కొంది.

## 'రోహిత్ వేముల' చట్టాన్ని తీసుకురండి



**న్యూఢిల్లీ:** కర్ణాటక రాష్ట్రంలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకురావాలని ఆ రాష్ట్ర సీఎం సిద్ధరామయ్యకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విన్నవించారు. ఈ మేరకు సిద్ధరామయ్యకు ఒక లేఖ రాశారు రాహుల్ గాంధీ. విద్యా వ్యవస్థలో కులం పేరుతో దూషణలకు చెక్ పడాలంటే ఒక బలమైన చట్టాన్ని తీసుకురావాలని, దీనిలో భాగంగా కర్ణాటకలో రోహిత్ వేముల పేరుతో ఒక చట్టాన్ని చేసి దాన్ని అమలు చేయాలని రాహుల్ కోరారు. రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ సైతం కుల వివక్షను ఎదుర్కొన్నారనే విషయాన్ని రాహుల్ ఇక్కడ ప్రస్తావించారు. ఆ సమయంలోనే కాదు.. నేటికీ ఇంకా కుల వివక్ష ఉందని రాహుల్ గాంధీ తెలిపారు. ఈ చట్టాన్ని తీసుకొచ్చి అమలు చేయాలని సిద్ధరామయ్యను కోరారు. ఈ చట్టం చేయడానికి సిద్ధరామయ్య అంగీకరించి అమలు చేస్తారని ఆశిస్తున్నట్లు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఏ స్థాయిలో విద్యార్థి అయినా కుల వివక్షకు గురైతే అది నిజంగా సిగ్గు చేటన్నారు. దళితులు, ఆదివాసీలు, ఓబీసీ కులాలు ఈ తరహా కుల వివక్షను ఎదుర్కొనే వారిలో ముందు వరసలో ఉన్నారన్నారు. ప్రధానంగా విద్యాస్థాయిలోనే ఈ కుల వివక్షకు గురి కావడం అధికంగా ఉందన్నారు. నవనాగరిక సమాజంలో ఇప్పటికే లక్షల మంది కుల వివక్ష బారిన పడుతున్నారన్నారు. ఎంతో భవిష్యత్ ఉన్న రోహిత్ వేముల అనే విద్యార్థి ఇక్కడ కులం పేరుతో హత్య చేయబడ్డాడని రాహుల్ ఉద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన రోహిత్ వేముల.. 2016లో బలవన్మరణానికి పాల్పడ్డాడు. హెచ్‌సీయూ విద్యార్థి అయిన రోహిత్ వేముల.. వేధింపులు కారణంగా ఆత్మహత్యకు పాల్పడ్డాడనే ఆరోపణల నేపథ్యంలో ఆ సమయంలో దళిత సంఘాలు ఉద్యమించాయి.

# హైదరాబాద్‌లో కుండపోత వర్షం

**హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తోంది. నగరంలో భారీ వర్షం కురుస్తోంది. బంజారాహిల్స్, జూబ్లిహిల్స్, అమీర్‌పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్, ఎస్ఆర్ నగర్, మాదాపూర్, ఫిలింనగర్, గచ్చిబౌలి, అత్తాపూర్, నార్సింగి, కోకాపేట్, కోఠి, నాంపల్లి, అబిడ్స్ దిల్‌సుఖ్‌నగర్, రాజేంద్రనగర్, అంబర్‌పేట్, ఉప్పల్, సికింద్రాబాద్, కాచిగూడ, నారాయణగూడ, చిక్కడపల్లి, హయత్‌నగర్, వనస్థలిపురం, ఎల్‌బీనగర్ ప్రాంతాల్లో దంచికొడుతుంది. పలు ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. తెలంగాణలో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఉదయం ఎండలు, సాయంత్రానికి వర్షాలు.. ఈదురుగాలులు, వడగడ్ల వానలతో జనం పరేషాన్ అవుతున్నారు. ఉత్తర మధ్య మహారాష్ట్ర నుంచి మరత్వాడ, అంతర్గత కర్ణాటక, రాయలసీయ, తమిళనాడు మీదుగా గల్ఫ్ మన్నార్ వరకు సముద్ర మట్టం మీదగా ద్రోణి కొనసాగుతోంది. రాష్ట్రంలో దక్షిణ, నైరుతి దిశగా గాలులు వీస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రెండు రోజుల పాటు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొంది. క్యుములోనింబస్ మేఘాలు కమ్ముకొని అక్కడక్కడ వర్షాలు పడే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. ఇవాళ ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 కి.మీతో వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షం పడుతుందని పేర్కొంది. రాష్ట్రంలో కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్,



హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, నాగర్ కర్నూల్ జిల్లాలలో అక్కడక్కడ కురిసి అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. వచ్చే మూడు, నాలుగు రోజులు అధిక ఎండలు నమోదయ్యే అవకాశం ఉందని పలు ఉత్తర, ఈశాన్య జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లే సమయం కావడంతో వాహనదారులు ట్రాఫిక్ జామ్‌ల కారణంగా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, నాగర్ కర్నూలు, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

# డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామి

-మొదటిపేజీ తరువాయి

ఈవీ, టెక్స్‌టైల్స్, ఏఐ, డేటా సెంటర్లు, లాజిస్టిక్స్‌లో పెట్టుబడులను ఆహ్వానించారు. తెలంగాణలో భారీ పెట్టుబడులకు ఒప్పందం కుదిరింది. హైదరాబాద్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం చేసుకున్నారు. ఎన్‌టీటీ డేటా, నెయిసా సంయుక్తంగా రూ.10,500 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. హైదరాబాద్‌లో నిర్మించబోయే 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్.. 25,000 జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను సమకూర్చనుంది. దేశంలో తెలంగాణను అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు

500 మెగావాట్ల వరకు గ్రిడ్, పునరుత్పాదక విద్యుత్తు మిశ్రమంతో ఈ క్లస్టర్ నిర్వహిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంబిస్తారు. ఈ ప్రాజెక్ట్‌ను అత్యున్నత ఈఎస్‌జీ (ఎన్విరాన్‌మెంటల్, సోషల్, గవర్నెన్స్) ప్రమాణాలతో అభివృద్ధి చేస్తారు. ఈ క్యాంపస్ తెలంగాణలోని విద్యా సంస్థల భాగస్వామ్యంతో ఏఐ ప్రతిభను పెంపొందిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు దోహదం చేస్తుంది. ఈ భారీ పెట్టుబడుల ఒప్పందంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని సీఎం రేవంత్ అన్నారు. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం అందిస్తుందన్నారు. వీటితో పాటు రాష్ట్రంలో ప్రతిభావంతులైన నిపుణులు అందుబాటులో



ఉండటంతో ఏఐ సంబంధిత డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఎడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ, టిల్‌మన్ హెూల్డింగ్స్, సీటీఆర్ఎల్ఎస్ వంటి పెద్ద కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టుల వరుసలో ఎన్‌టీటీ భారీ పెట్టుబడుల ఒప్పందంతో దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్ గా హైదరాబాద్ స్థానం మరింత బలపడిందన్నారు.

కాగా, టోక్యోలో ప్రధాన కార్యాలయం కలిగిన ఎన్‌టీటీ డేటా, ఐటీ సేవలు, డేటా సెంటర్లు, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో పేరొందిన కంపెనీ. 50 కంటే ఎక్కువ దేశాల్లో 193,000 మంది ఉద్యోగులతో, ప్రపంచంలోని టాప్ 3 డేటా సెంటర్ ప్రొవైడర్లలో ఈ కంపెనీ ఒకటి. పబ్లిక్ సర్వీసెస్, బీఎఫ్ఎస్ఐ, హెల్త్‌కేర్, మాన్యుఫాక్చరింగ్, టెలికాం వంటి రంగాలకు ఈ సంస్థ సేవలు అందిస్తోంది. నెయిసా నెట్? వర్క్? ఏఐ-ఫస్ట్ క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ, నిర్దిష్ట ఏఐ కంప్యూటర్ సొల్యూషన్స్ అందించటంపై ఈ కంపెనీ దృష్టి సారిస్తుంది.

# మూడు పార్టీలు కలిసి పని చేస్తున్నాయి

-మొదటిపేజీ తరువాయి

జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని.. పార్టీ నాయకులు, శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎందుకు పోటీ చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మజ్లిస్ పార్టీకి వంగి వంగి సలాం కొడుతున్న రాహుల్ గాంధీ, కేసీఆర్‌లకు బీజేపీని విమర్శించే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు.

రజాకార్ల వారసత్వాన్ని పొందిన మజ్లిస్ పార్టీకి వ్యతిరేకంగా జాతీయ వాద భావనతో బీజేపీ పోటీ చేస్తోందని వివరించారు. మజ్లిస్ పార్టీ,రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, ఉద్యమకారుల వారసత్వాన్ని బీజేపీ కొనసాగిస్తోందని గుర్తు చేశారు.

**చాప కింద నీరులా విస్తరిస్తోంది..**

మజ్లిస్ పాత బస్తీకే మాత్రమే పరిమితం కాలేదని.. ఆ పార్టీ ప్రస్తుతం తెలంగాణలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో చాప కింద నీరులా విస్తరిస్తోందంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీని ఓడించాలనే లక్ష్యంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లిస్ పార్టీకి విజయాన్ని కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ మూడు పార్టీలు ఒకే తానుముక్కలుగా కలిసి పని చేస్తున్నాయన్నారు.

**గెలుపు కోసం కుట్రలు..**

ఈ ఎన్నికల్లో మజ్లిస్‌ను గెలిపించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలు చైతన్యంగా ఆలోచించక పోతే,మళ్లీ రజాకార్ల పాలన లాంటి పరిస్థితులు దాపురించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మజ్లిస్ పార్టీ నాయకులు.. పాత బస్తీలోని హిందువుల ఇళ్లను స్వాధీనం చేసుకుని ప్రజలను ఖాళీ చేయించిన ఘటనలు చాలానే ఉన్నాయన్నారు. తెలంగాణను, హైదరాబాద్‌ను బలి చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వెనుకాడడం లేదన్నారు.

**హైదరాబాద్‌ను రక్షించాలి..**



లేదన్నారు. మజ్లిస్ పార్టీ నుంచి నగరాన్ని రక్షించాలంటే.. చైతన్యంతో ఓటు వేయాలని ప్రజలకు ఆయన సూచించారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వచ్చినపుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు విదేశీ పెట్టుబడుల గురించి చెబుతున్నారు..కానీ అవి ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. మోదీ

ప్రజలను జాగృతం చేయాలనే పవిత్ర ఉద్దేశంతోనే హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీ చేస్తోందని చెప్పారు. మాకు గెలుపు ఒక్కటే ముఖ్యం కాదని.. హైదరాబాద్‌ను రక్షించడం కూడా ప్రధాన లక్ష్యమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. మజ్లిస్ పార్టీ మతోన్మాదం, గూండాయిజాన్ని ఎదుర్కొంటూ బీజేపీ ధర్మయుద్ధం చేస్తోందన్నారు. బీఆర్ఎస్ హయాంలో హైటెక్ సిటీలో రంగులు వేసి అభివృద్ధి అంటూ ప్రచారం చేశారు. కానీ అభివృద్ధి పేరు చెప్పి ఎక్కడైతే రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కువ ఉందో అక్కడే పనులు జరిగాయని ఆరోపించారు. ఇరుకైన రోడ్లు సైతం నిర్మించారన్నారు.

**జీహెచ్ఎంసీ పరిస్థితి దారుణం..**

జీహెచ్ఎంసీ స్థితి దారుణంగా మారిందని.. వీధిలైట్లు కొనడానికి డబ్బుల్లేని స్థితికి దిగజారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పనితీరు అసమర్థంగా ఉందని.. పౌర సేవల మెరుగుదలకు నిధులు సైతం పెరగడం

ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థిక, పన్నుల సంస్కరణలు ఉగ్రవాదం, మతోన్మా దాన్ని అరికట్టడంతోపాటు సమర్థవంతమైన విదేశాంగ విధానం.. ఇలా అన్నింటిలో ప్రగతి కనిపిస్తోందని చెప్పారు. గతంలో విద్యుత్ కోసం రైతులు మోటార్ల దగ్గర నిద్రించాల్సి వచ్చేదని..మోదీ పాలనలో విద్యుత్ కోతల్లేని దేశంగా మారిందన్నారు.

**హైటెక్ సిటీ ఒక్కటే కాదు..**

హైదరాబాద్ అంటే కేవలం హైటెక్ సిటీనే కాదన్నారు. అంబర్ పేట్,సనత్ నగర్,మల్కాజ్‌గిరి,దిల్‌సుఖ్‌నగర్, గౌలిపుర,చార్మినార్,నాంపల్లి,సోమాజిగూడ,ఖైరతాబాద్,కూకట్ పల్లి తదితర ప్రాంతాల్లో ప్రజల సౌకర్యాలు మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గౌతం రావు గారిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త ఐకమత్యంగా కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.

## వారు బెయిల్ తెచ్చుకున్న నిందితులు



**హైదరాబాద్:** డూప్లికేట్ గాంధీ కుటుంబానికి భారతీయ చట్టాలు వర్తించవా?, రాజ్యాంగానికి అతీతులని అనుకుంటున్నారా?, నేషనల్ హెరాల్డ్ ఆస్తులను కాజేసేందుకు డూప్లికేట్ గాంధీ కుటుంబం చేసిన కుట్ర' అంటూ కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. యూపీఏ హయాంలోనే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. అరెస్ట్ కాకుండా బెయిల్ తెచ్చుకున్న నిందితులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ. ఇందులో బీజేపీ, మోదీ పాత్ర ఏముంది?, కాంగ్రెస్ కార్యకర్తలారా....నేషనల్ హెరాల్డ్ ఆస్తుల్లో మీ వాటా ఉంది. మీరు ధర్నా చేయాల్సింది.... టెన్ జన్ పథ్ సోనియా ఇంటి ముందు. తప్పు చేస్తే సోనియా సహా అందరూ జైలుకు వెళ్లక తప్పదు. రాహుల్ స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్ పేరుతో ఫోర్త్ సిటీకి చెందిన 50 వేల కోట్ల ఆస్తులను కాజేసే కుట్ర. సుబ్రమణ్యస్వామి కేసులతో బీజేపీకి ఏం సంబంధం?, బూతులు మాట్లాడితే చప్పట్లు కొడుతుంటే నివారించాల్సింది పోయి సమర్థిస్తారా?, దావోస్ పెట్టుబడులు ఎటు పోయాయ్?...జపాన్ పర్యటన కూడా అంతే. కాంగ్రెస్, బీఆర్ఎస్ జాన్ జబ్బులు.... బీఆర్ఎస్ అవినీతి కేసులన్నీ నీరుగార్చడమే నిదర్శనం.విద్యుత్ కొనుగోళ్ల స్కాంపై నివేదిక ఇచ్చినా కేసీఆర్ కు కనీసం నోటీసు ఎందుకు ఇవ్వలేదు?, బెంగాల్ తరహా పరిస్థితులు తెలంగాణలో వచ్చే ప్రమాదముంది. దీనికి ముమ్మాటికీ కారణం రేవంత్ రెడ్డి కాబోతున్నరు. రేవంత్ ఆర్థిక సహకారంతోనే వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా మజ్లిస్ ఆందోళన చేస్తోంది. దీనిని అడ్డుకోకపోతే జరగబోయే పరిణామాలకు రేవంత్ రెడ్డి సర్కారే బాధ్యత వహించక తప్పదు' అని బండి సంజయ్ ధ్వజమెత్తారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు.. నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం



**హైదరాబాద్ :** ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరుగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభపై ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పార్టీ మహిళా నేతలతో పాటు పలువురు నాయకులతో పార్టీ అధినేత కేసీఆర్ సమావేశమయ్యారు. సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, సభ విజయవంతంలో వారి భాగస్వామ్యం, అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణకు సంబంధించిన తగిన సూచనలు చేస్తూ కేసీఆర్ ఎర్రవెల్లి నివాసంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత, ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు, పార్టీ మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన వారిలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, వొడితెల సతీష్ కుమార్, పార్టీ మహిళా నేతలు మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, టీఎస్‌పీఎస్సీ మాజీ మెంబర్ సుమిత్రా తనోబా, గిడ్డంగుల శాఖ మాజీ ఛైర్ పర్సన్ రజినీ సాయిచంద్, నవీన్ ఆచారి, పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గాదరి బాలమల్లు, కల్వకుంట్ల వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధాల కాంగ్రెస్‌ను తరిమికొడదాం..

**ప్రజల ఆత్మగౌరవ ప్రతీక బీఆర్ఎస్..**

**భవిష్యత్తు బీఆర్ఎస్‌దే..**

**కాంగ్రెస్,బీజేపీని నమ్మే పరిస్థితి లేదు..**

**మాజీ కౌన్సిలర్,మైలార్ దేవులపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ కురుమ**




**రాజేంద్రనగర్,ఏప్రిల్18 (సూర్యరేఖ)**అబద్ధపు హామీలతో మోసపూరితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలను అరిగోస పెడుతున్నదని మాజీ కౌన్సిలర్,మైలార్ దేవులపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ కురుమ తీవ్రంగా విమర్శించారు.శుక్రవారం డివిజన్ పరిధి బాబుల్ రెడ్డినగర్ లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ కురుమ మాట్లాడుతూ. ఎల్కతుర్తిలో ఈనెల 27న జరిగే బీఆర్ఎస్ 25వ ఆవిర్భావ సభకు రాజేంద్రనగర్ సర్కిల్ నుంచి అధిక సంఖ్యలో తరలి వెళ్లి,అబద్ధాల కాంగ్రెస్‌ను తరిమికొడదామని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి పదేండ్లు వెనక్కి పోయిందన్నారు.పార్టీకి వెన్నుపోటు పొడిచి వెళ్లిన వారిని తిరిగి చేర్చుకునే ప్రసక్తే లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని,రానున్న రోజులన్నీ బీఆర్ఎస్ పార్టీవే.. తప్పుడు హామీలతో రాష్ట్ర ప్రజలు నిలువుల మోసపోయారని ఆరోపించారు. భవిష్యత్తులో ఏ ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ గెలిచి తీరుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను రజతోత్సవ సభలో కేసీఆర్ ఎండగడుతారని పేర్కొన్నారు.బీఆర్ఎస్ 25 ఏళ్లుగా తెలంగాణ ప్రజల ఆశయాలకు అంకితమై పని చేస్తున్నదన్నారు.పార్టీ సాధించిన విజయాలు ప్రతి కార్యకర్త గర్వపడేలా ఉన్నాయన్నారు.ప్రతి ఒకరూ తమ బాధ్యతగా భావించి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సంపాదకీయం

# 'మధ్యాహ్న భోజనం' ఆకలి తీర్చేలా వుండాలి

రాష్ట్రంలోని 475 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పేద విద్యార్థులకు ఉచితంగా డొక్కా సీతమ్మ పేరు మీద మధ్యాహ్న భోజనం అందించాలనేది ప్రభుత్వ సంకల్పం. తద్వారా హాజరు శాతం పెంచడం, డ్రాపౌట్ రేటు తగ్గించడం, విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపరచడం, సామాజిక సమానత్వం అంశాలను ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గతంలో ప్రభుత్వ పాఠశాలలకే పరిమితమైన ఈ పథకాన్ని ఇంటర్మీడియట్ స్థాయికి విస్తరించడం ద్వారా, పేదరికం వల్ల చదువు మానేసే విద్యార్థుల సంఖ్యను తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఏడాది జనవరిలో ఏపీ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించి ఈ ఆర్థిక సంవత్సరానికి రూ. 29.39 కోట్లు, వచ్చే ఏడాదికి రూ. 85.84 కోట్ల బడ్జెట్‌ని కేటా యించింది. అయితే ప్రభుత్వం అనుకున్న లక్ష్యాలు ఆచరణలో ఎంతవరకు నెరవేరుతున్నాయో తెలుసు కోవడానికి పీపుల్స్ పల్స్ రీసర్చ్ సంస్థ చేసిన అధ్యయనంలో ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయి. రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలోని 48 కాలేజీల్లో 1200 శాంపిల్స్‌తో సర్వే నిర్వహించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 15 నుంచి మార్చి 7 వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, వంట సిబ్బంది, తల్లిదండ్రులతో తగిన నిష్పత్తిలో చర్చించి సమగ్ర నివేదిక తయారు చేసింది. సర్వే ప్రకారం మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టిన తర్వాత హాజరు 15 శాతం పెరిగినట్లు తేలింది. "మా అమ్మాయి ఇంట్లో తినకపోయినా కాలేజీలో తింటుందని నమ్మకం" అని శ్రీకాకుళంలో ఓ తల్లి చెప్పింది. కానీ, ఆమె నమ్మకానికి తగ్గట్టుగా కాలేజీలో భోజనం ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. ఈ పథకానికి మొదటి పెద్ద సమస్య నిధుల కొరత! ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం ఒక్కో విద్యార్థి భోజనానికి కేటాయించిన రూ. 14.50 ధర దేనికీ సరిపోదు. మార్కెట్లో ప్రస్తుత ధరలు చూస్తే, కూరగాయలు కిలో రూ. 40–50, నూనె లీటర్ రూ. 130, గ్యాస్ సిలిండర్ రూ. 1000 వరకు ఉన్నాయి. ఈ ఖర్చులను పరిగణనలోకి తీసుకుంటే, ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్‌తో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం సాధ్యమేనా? అందుకే, కూరలు నీళ్లలా, అన్నం మెత్తగా ఉంటోంది. ఈ నేపథ్యంలో 61.2 శాతం మంది విద్యార్థులు ఇక్కడ తింటున్నామని, 32.5 శాతం మంది అప్పుడప్పుడు తింటామని, 1.3 శాతం మంది అసలు తినడం లేదని చెప్పారు. "అన్నం చూస్తే ఆకలి పోతోంది, గుడ్డు తప్ప ఏదీ తినలేను" అని కడపలో రమేష్ అనే విద్యార్థి అన్నాడు. అంటే పరిస్థితి ఎలా ఉందో అంచనాకు రావొచ్చు. "ఈ డబ్బుతో కూరలు కొనడమే కష్టం, రుచిగా వండడం ఎలా?" అని వంట సిబ్బంది ఆవేదన చెందుతున్నారు. పైగా వంట సిబ్బందికి నెలకు కేవలం రూ. 3000 జీతం, అది కూడా ఆరు నెలల బకాయిలు చెల్లించలేదు. గ్యాస్ సిలండర్‌కి కూడా ప్రభుత్వం డబ్బులు ఇవ్వడం లేదని, అప్పులు తెచ్చి వండుతున్నామని చెప్తున్నారు. కాబట్టి, పిండి కొద్దీ రొట్టె అన్న సామెతలాగా పథకానికి తగిన నిధులు కేటాయించకుండా ఆశించిన లక్ష్యాలు చేరుకోవడం సాధ్యం కాదనేది స్పష్టం. రెండో సమస్య జీవో 40లో స్పష్టత లేకపోవడం. సమీప పాఠశాలల్లో వండి కాలేజీలకు తెస్తున్న ఆహారానికి రవాణా ఖర్చులు, పోషకాహార పరిమాణం, తనిఖీ విధానాల గురించి ఈ జీవోలో స్పష్టమైన మార్గదర్శకాలు లేవు. దీంతో పాటు అక్షయ పాత్ర, ఇతర స్వచ్ఛంద సంస్థలు సెంట్రలైజ్డ్ కిచెన్ల నుంచి సరఫరా చేసే ఆహారం కాలేజీకి చేరేసరికి చల్లారిపోతోంది. ప్రతి రోజూ గుడ్డు, ఒకేరకమైన రుచి కలిగిన కూరలు వస్తుండటంతో 66.5 శాతం మంది విద్యార్థులు మెనూలో మార్పులు చేయాలని కోరుకుంటున్నారు. ఒకేరకమైన కూరలు చూస్తే విసుగు వస్తోందని, పండ్లు, రాగి జావ ఇస్తే బాగుంటుందని విద్యార్థులు కోరుతున్నారు. మెనూను కూడా సరిగ్గా పాటించడం లేదని విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా ఏకాభిప్రాయంగా చెప్పారు. ఈ గందరగోళం వల్ల విద్యార్థుల్లో అసంతృప్తి పెరుగుతోంది. 31.4 శాతం కాలేజీల్లో తాగునీరు సరిగా లేదు. 32 శాతం కాలేజీల్లో కూర్చొని తినడానికి సరైన స్థలం లేదు. చాలా చోట్ల నేలపైనే కూర్చుని తినాల్సి వస్తోంది. శుభ్రత, తాగునీరు లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ పథకంలో మరో ప్రధాన సమస్య పర్యవేక్షణ లోపం. 79.8 శాతం మంది విద్యార్థులు తమ కాలేజీల్లో ఎలాంటి తనిఖీలు జరగడం లేదని చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పథకం ప్రారంభించిన రోజు హడావిడి చేశారు తప్ప ఆ తర్వాత పట్టించుకోలేదని చెప్పారు. భోజనం విషయంలో తమ సమస్యలను చెప్పుకోవడానికి విద్యార్థులకు కనీసం ఫిర్యాదు చేసే వ్యవస్థ కూడా లేదు. ఈ పథకం విజయవంతం కావాలంటే ప్రభుత్వం మరింత చిత్తశుద్ధి చూపాలి. ఒక్కో విద్యార్థికి కనీసం రూ. 30 కేటాయించి, సన్న బియ్యం, స్థానిక రుచులతో నాణ్యమైన భోజనం అందించాలి. మహిళా సంఘాల ద్వారా కాలేజీల్లోనే వంట వండించడం వల్ల ఆహారం వేడిగా, తాజాగా ఉంటుంది. తమిళనాడులో ఈ విధానం విజయవంతమైంది. ఆకస్మిక తనిఖీలు, టోల్‌ఫ్రీ నంబర్‌తో ఫీడ్‌బ్యాక్ వ్యవస్థ, సోషల్ ఆడిట్లతో పర్యవేక్షణ బలోపేతం చేయాలి. రాష్ట్ర స్థాయి సలహా కమిటీ, కాలేజీ స్థాయి పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేసి, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఇందులో భాగస్వాములను చేయాలి. డైనింగ్ హాళ్లు, తాగునీరు సౌకర్యాల కోసం స్థానిక దాతలను, సంస్థలను ప్రోత్సహించాలి. కేరళలో స్థానిక సంస్థలు ఇలా సహకరిస్తున్నాయి. వంట సిబ్బందికి నెలకు రూ. 10,000 జీతం, శిక్షణ, యూనిఫామ్, సకాలంలో బకాయిలు చెల్లించాలి. వారానికోసారి పోషకాహారం గురించి అవగాహన కల్పించాలి. మెనూలో పండ్లు, రాగి జావ, పప్పు రకాలు, పండ్లు జోడిరచి పోషక విలువలు పెంచాలి. ఇది విద్యార్థుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు వారికి చదువుపై ఆసక్తిని పెంచుతుంది. ఈ పథకం డొక్కా సీతమ్మ పేరుప్రతిష్టలను పెంచేలా, పేద విద్యార్థుల భవిష్యత్తుకు పునాదిగా నిలవాలి. పథకంలోని లోపాలను సరిదిద్దితే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి తోడ్పడుతుంది.


# జీవపరిణామ సిద్ధాంతకర్త



డార్విన్ పేరును తలుచుకుంటే ఎవరికైనా వెనువెంటనే గుర్తుకు వచ్చేది పరిణామ సిద్ధాంతం. భూమిపై జీవజాలం ఏ విధంగా పరిణామక్రమం చెందినది అనే విషయముపై పరిశోధనలు చేసి, జీవ పరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు అయన. ప్రకృతిలో జీవజాతులు వేటికవే ఏక కాలంలో రూపొందినట్లు ఎంతో కాలం నుండి నమ్ముతూ వస్తున్న ప్రజానీకానికి - అదంతా వాస్తవం కాదని ఒక మాతృక నుంచి సకల జీవరాశులు క్రమానుగతంగా పరిణామం చెందుతూ ఏర్పడతాయని, ఈ చర్య అనంతంగా కొనసాగుతూ ఉంటుందని మొట్ట మొదటి సారిగా వివరించినవాడు చార్లెస్ డార్విన్ మాత్రమే. వానరుని నుంచి నరవానరుడు, నరవానరుని నుంచి నరుడు పరిణామ పరంగా ఉద్భవించాడని తెలిపి సంచలనం రేపిన ప్రకృతి శాస్త్రవేత్త చార్లెస్ డార్విన్. చార్లెస్ రాబర్ట్ డార్విన్ (ఫిబ్రవరి 12, 1809 – ఏప్రిల్ 19, 1882) ఇంగ్లాండుకు చెందిన ప్రకృతివాది. డార్విన్ 1809 ఫిబ్రవరి 12న ఇంగ్లండులోని ష్రూస్‌బరీలో జన్మించాడు. వైద్యుడైన తండ్రి అన్ని సదుపాయాలూ సమకూర్చినా చదువులో రాణించలేదు. ఆయనను మంద బుద్ధిగా ఉపాధ్యాయులు భావించేవారు. ఆయన చిన్ననాటి నుండి కీటకాలను, ఖనిజాలను సేకరిస్తూ రసాయనిక శాస్త్రంలో పరిశోధనలు చేస్తూ ఉండేవాడు. 16 యేండ్ల వయస్సులో వైద్య విద్యను చదవటం కోసం ఆయనను ఎడిన్ బర్గ్ విశ్వ విద్యాలయంలో చేర్పించారు. కాని మత్తు మందులు లేకుండా చేస్తున్న ఆపరేషన్లను చూచి, ఆ చిత్రహింసకు ఆయన కలత చెంది వైద్య విద్యపై మనసు పెట్టి చదవలేక పోయాడు. ఏదో ఒక డిగ్రీ సంపాదించాలనే తండ్రి కోరికపై కేంబ్రిడ్జ్‌లో తత్త్వశాస్త్ర అధ్య అధ్యయనంలో చేరినా అక్కడా అదే పరిస్థితి. అక్కడి ప్రొఫెసర్ ఓసారి అతడికి 'బీగల్' అనే ఓ నౌక కెప్టెన్ కు పరిచయం చేశాడు. వివిధ దేశాల్లో, దీవుల్లో ఉండే జీవుల పరిశీలనకు అవకాశం ఉంటుందనే ఆలోచనతో డార్విన్ తన తండ్రి వద్దంటున్నా వినకుండా ఆ ఓడ ఎక్కేశాడు. ఆ నౌకాయానంలో డార్విన్ అనేక ప్రాంతాల్లో మొక్కలు, రాళ్లు, శిలాజాలు, కీటకాలు, జంతువులను పరిశీలించి చాలా నమూనాలను సేకరించి ఇంటికి పంపుతూ వచ్చాడు. ఆ పరిశీలనల ఆధారంగానే జీవజాతుల పరిణామ క్రమంపై పుస్తకం రాశాడు. 150 సంవత్సరాల క్రితం రాసిన ఈ గ్రంథం ఇప్పటికీ ప్రామాణికంగా నిలిచి ఉంది. జీవుల్ని ఏదో అతీత శక్తి ఏకకాలంలో సృష్టించ.లేదని, అవి వివిధ దశల్లో స్వాభావిక ఎంపిక ద్వారా పరిణామం చెందాయని డార్విన్ సిద్ధాంతం చెబుతుంది. ఇది ఇప్పటి మైక్రో బయాలజీ, జెనెటిక్స్, మాలిక్యులర్ బయాలజీలను సంఘటిత పరచడంలోనూ, డీఎన్ఏ పరీక్షల్లోనూ ప్రముఖ పాత్ర వహిస్తోంది. చార్లెస్ డార్విన్ ప్రతిపాదించిన డార్విన్ జీవపరిణామ సిద్ధాంతం భూమి మీది జీవుల పరిణామ క్రమాన్ని తెలియజేస్తుంది. ఆధునిక జీవ శాస్త్రంలో "డార్వినిజం" చాలా మార్పు తెచ్చింది. మూఢ నమ్మకాలను విభేదించడంలో కూడా డార్వినిజం కీలక పాత్ర పోషించింది. మనిషి ఒక రకమైన కోతి జాతి నుంచి పరిణామం చెందుకుంటూ వచ్చాడని, మనిషిని దేవుడు సృష్టించలేదన్న సిద్ధాంతాన్ని తెర మీదకు తెచ్చింది. ఇప్పుడు కూడా సృష్టివాదం పేరుతో డార్వినిజాన్ని వ్యతిరేకించే వాళ్ళు ఉన్నారు. డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం మార్క్సిస్ట్ చారిత్రక భౌతికవాద రచనలకి కూడా ఊపిరి పోసింది. మలేషియా నుంచి రసెల్ వాలేస్ (1823– 1913) అనే వ్యక్తి పంపిన సిద్ధాంత వ్యాసం డార్విన్ వ్యాసం ఒకే విధంగా ఉన్నాయి. డార్విన్ 1844లో తన రచనను, వాలేస్ పంపిన వ్యాసాన్ని లియన్ సొసైటీ జర్నల్‌కు అందచేశాడు. 1858 జూలై 15న శాస్త్రవేత్తల సమావేశం జరిగింది. ఇరువురి వ్యాసాలు పరిశీలించారు. 1844లో డార్విన్ మొదలు పెట్టగా, వాలేస్ 1858లో రాశాడు. కనుక డార్విన్ ముందు రాసినట్టు నిర్ధారించారు. ప్రస్తుతం ప్రపంచంలో కనబడుతున్న రకరకాల ప్రాణులు మొదటి నుంచీ లేవనేది ఈ సిద్ధాంతం యొక్క ప్రధానమైన వాదన. కుక్కలూ, నక్కలూ, తోడేళ్ళూ ఒక జాతివనీ, పిల్లులూ, చిరత పులులూ, పెద్ద పులులూ, సింహాలూ మరొక జాతికి చెందినవనీ, గుర్రాలూ, గాడిదలూ, జీబ్రాలూ ఒకలాంటివే. గతంలో వీటికి తలొక "పూర్వీకుడూ" ఉండి ఉండాలి. ఇంకా వెనక్కెళితే ఈ "ఆదిమ" శునకానికీ, మార్జాలానికీ, అశ్వానికీ జన్మనిచ్చిన మరేదో మృగం ఉండి ఉంటుంది. ఇంకా ప్రాచీన యుగంలో ఈ క్షీరదాలకీ, తక్కిన చేపలూ, తాబేళ్ళూ, జలచరాలూ, పక్షులూ అన్నిటి ఆవిర్భావానికీ దారితీసిన ప్రాణి ఏదో ఉండే ఉంటుంది. వీటిలో కొన్ని శాకాహారులుగా, మరికొన్ని మాంసాహారులుగా రూపొందడానికి భౌతిక ప్రేరణలూ, పర్యావరణ పరిస్థితులే కారణాలు అయి ఉంటాయి. ఇన్నిరకాల ప్రాణులు "వాటంతట అవే" ఎలా ఉద్భవిస్తాయని వీరి వాదన సాగిపోతుంది. ఉదాహరణకు ఆఫ్రికాలో పుట్టుకొచ్చిన మానవ జాతి క్రమంగా ఉత్తర దిశగానూ, తక్కిన ప్రాంతాలకీ విస్తరించిందని శాస్త్రవేత్తలు ఊహిస్తున్నారు. ఉష్ణోగ్రత దృష్ట్యా తొలి మానవులు నల్లని రంగులో ఉండి ఉంటారని అనుకోవచ్చు. ఉత్తరాన ఎండపొడ తక్కువగా పడే ప్రాంతాలకు వెళ్ళినవారి చర్మం తెల్లగా మారక తప్పలేదు. పూర్తిగా నల్లరంగులో ఉన్న ఒక మానవ సమూహం తెల్లగా మారి పోవడానికి 20 వేల సంవత్సరాలు సరిపోతాయని అంచనా. తక్కిన జంతువుల సంగతి ఎలా ఉన్నా, ఒక్క మనిషి జాతినే తీసుకుంటే, చర్మం రంగూ, ముఖ కవళికలూ అన్నీ మెల్ల మెల్లగా మారడానికి జీవపరిణామ ప్రక్రియలే కారణమని రుజువు అవుతోంది. సరిగ్గా ఆ సమయంలోనే ఆల్ఫ్రెడ్ రస్సెల్ వాలెస్ అనే మరో శాస్త్రవేత్త కూడా డార్విన్ చెప్పిన సిద్ధాంతాన్నే వెలువరించాడు. డార్విన్ కు ఉత్తరం కూడా రాసాడు. 1858 లో వీరిద్దరూ సంయుక్తంగా ఒక పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. కూడా! 1859 లో ప్రపంచ ప్రసిద్ధి పొందిన "ది ఆరిజన్ ఆఫ్ స్పీసిస్ ఆఫ్ నేచురల్ సెలక్షన్" పుస్తకాన్ని చార్లెస్ డార్విన్ వెలువరించాడు. ఈ పుస్తకం విడుదలైన రోజునె అన్ని ప్రతులూ అమ్ముడు పోయి సరికొత్త రికార్డును సృష్టించింది. పరిణామ సిద్ధాంతం జీవజాతుల మధ్య సంఘర్షణ ఉంటుంది. సజాతి సంఘర్షణ, విజాతి సంఘర్షణ, ప్రకృతిలో సంఘర్షణ. ఈ సంఘర్షణలో నెగ్గినవే ప్రకృతి ఎన్నిక చేసిన సార్థకమ జీవులు. ఇవే మనుగడను సాగిస్తాయి. ఈ జీవులలోని వైవిద్యాలే తరాలు మారుతూ పోగా కొత్త జాతుల ఉత్పన్నానికి మూలాధారాలు అవుతాయి. ఇది సంక్షిప్తంగా డార్విన్ పరిణామ వాదం. అయితే సృష్టి సిద్ధాంత వాదులు ఈయన వాదనను సమర్ధించరు. అయితే బైబిల్ లో చెప్పినట్లు ఏడు రోజుల లోనే సమస్త సృష్టి, సకల జీవ జలాలు రూపొందించ బడినాయని చెబితే మాత్రం నమ్మడం కష్టం. చార్లెస్ డార్విన్ స్వంత దేశమైన బ్రిటన్ లో డార్వినిజం ఎన్నో ప్రశంశలు అందుకుంది. డార్వినిజం ప్రపంచంలో ఎంతో మంది భౌతిక శాస్త్రవేత్తలని, జీవ శాస్త్రవేత్తలని ప్రభావితం చేసి అధునిక భౌతిక శాస్త్ర విజ్ఞానాన్ని ఎన్నో మలుపులు తిప్పింది. అయితే కొన్ని క్రైస్తవ, ఇస్లామిక్ దేశాలలో డార్వినిజం చాలా వివాదాస్పదమైంది. సృష్టి వాదాన్ని వ్యతిరేకించడం దైవ ద్రోహం అని మతవాదుల వాదన. కొన్ని ఇస్లామిక్ దేశాలలో ఈ సిద్ధాంతాన్ని నిషేదించారు. ఈ సిద్ధాంతం తప్పని, జీవ పరిణామక్రమం జరగలేదని వాదించే వారు కూడా ఉన్నారు. ఈయన 74 యేండ్ల వయస్సులో మృతి చెందాడు. సర్ ఐజాక్ న్యూటన్ సమాధి దగ్గరే ఆయన కూడా సమాధి చేయ బడింది. డార్విన్ లేకపోయినా ఆయన ప్రతిపాదించిన జీవ పరిణామ సిద్ధాంతం ఎప్పటికీ నిలిచే ఉంటుంది.

# నిధుల కొరతతో నీరసిస్తున్న వర్శిటీలు

దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది యువత. అలాంటి యువత ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, ఉన్నత భావాలు కలిగినటువంటి వ్యక్తులుగా తీర్చిదిద్దేది విశ్వవిద్యాలయాలలోనే. ఒకప్పుడు విశ్వవిద్యాలయాలు అంటే భారతదేశంలో నలంద, తక్షశిల గుర్తుకొచ్చేవి. ప్రపంచంలోనే అంత పేరు ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలు అవి. ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదు. ప్రస్తుతం దేశంలోని విశ్వవిద్యాలయాలు అభివృద్ధికి నోచుకోలేకపోతున్నాయి. దానికి ప్రధాన కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి సరియైన నిధులను కేటాయించడం లేదనేది వాస్తవం. ప్రస్తుతం ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలు వివిధ రకాల విద్యార్థులు, వారి భావజాలలకు, సంఘర్షణలకు, రాజకీయాలకు కేంద్ర బిందువులుగా మారాయి. ఎక్కడ చూసినా ఖాళీ తరగతి గదులు, అనేక సమస్యలతో సతమతమవుతున్నటువంటి వసతి గృహాలు, పరికరాలు లేని పరిశోధన కేంద్రాలు దర్శనమిస్తాయి. నిత్యం ఘర్షణలతో అట్టుడుకుపోతున్నటు వంటి విశ్వవిద్యాలయాలు కనిపిస్తాయి. దేశంలోని దాదాపుగా అన్ని విశ్వవిద్యాలయాలు అభివృద్ధికి అందనంత దూరంలో ఉన్నాయి. బోధనలోను, పరిశోధనలోను ప్రత్యేకతను కలిగినటువంటి విశ్వవిద్యాలయాలు పూర్వవైభవాన్ని, ప్రతిష్ఠను రోజురోజుకు కోల్పోతున్నాయి. కేంద్రం ప్రకటించిన నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్‌ఐఆర్‌ఎఫ్) 2024 ర్యాంకింగ్‌లో మన రాష్ట్రం నుండి ఏ ఒక్క విశ్వవిద్యాలయానికి కూడా మంచి ర్యాంకు లేదు. మొదటి 100 ర్యాంకులలో తమిళనాడుకు చెందినవి 15 ఉండగా, కర్ణాటక నుండి 11, ఆంధ్రప్రదేశ్ నుండి 5, కేరళ నుండి 4 విశ్వవిద్యాలయాలు చోటు దక్కించుకున్నాయి. తెలంగాణలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం చోటు దక్కించుకున్నప్పటికీ ర్యాంకుల విషయంలో గతంలో కంటే కూడా ర్యాంక్ పడిపోయింది. గతంలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి 36వ ర్యాంకు ఉండగా, ప్రస్తుతం 43కి పడిపోయింది. కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ 2024లో ప్రకటించిన ర్యాంకులలో మొదటి ర్యాంకులో ఉండగా, న్యూఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ యూనివర్శిటీ రెండవ స్థానంలో ఉండగా, యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్ 17వ స్థానంలో ఉంది. ర్యాంక్‌ల విషయంలో ఈ విధంగా ఉంటే విశ్వవిద్యాలయాల అభివృద్ధి విషయంలో అరకొరా నిధులతో నాణ్యమైనటువంటి విద్యా పరిశోధనలు



సాధ్యం కావనేటువంటి విషయం ప్రస్ఫుటమైంది. ఈ సంవత్సరం బడ్జెట్ కేటాయింపుల్లో విశ్వవిద్యాలయాలకు మొండి చేయి చూపిస్తూ, వర్శిటీలపై పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనేటువంటి ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం ఏర్పాటు చేసిన స్కిల్ యూనివర్శిటీ మినహా, రాష్ట్రంలోని 11 విశ్వవిద్యాలయాల కలిపి 2024 2025 బడ్జెట్‌లో కనీసం రూ. 1000 కోట్లు కూడా కేటాయించకపోవడం వల్ల విశ్వవిద్యాలయాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, అభివృద్ధికి నోచుకోలేకపోతున్నాయని విద్యావేత్తలు చెబుతున్నారు. వారు కేటాయించినటువంటి బడ్జెట్ విశ్వవిద్యాలయాల్లో పనిచేసేటువంటి ప్రొఫెసర్లు, ఉద్యోగుల జీతభత్యాలకు కూడా సరిపోవడం లేవని విమర్శలు ఉన్నాయి. విశ్వవిద్యాలయాల్లో మౌలిక వసతులు, హాస్టల్ భవనాలు సరిపోనులేకపోవడం, ఉన్నవాటికి పదేపదే రిపేర్లు రావడం, వాటికి రిపేరు చేయించేందుకు, అభివృద్ధి పనులకు నిధులు లేకపోవడం వల్ల విశ్వవిద్యాలయాల్లో అభివృద్ధి ఆశించినంత జరగడం లేదు. నిధులు లేని కారణంగా కొత్త కోర్సులు, కొత్త ప్రయోగశాలలు, కొత్త పరిశోధనలు ఆగిపోయాయి. ప్రతి విశ్వవిద్యాలయం అభివృద్ధికి సుమారు రూ. 300 కోట్ల నుంచి రూ. 600 కోట్లు నిధులు ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు అరకొరగా మాత్రమే నిధులను కేటాయించడం వల్ల విశ్వవిద్యాలయాల ప్రతిష్ఠ మసకబారుతున్నది. ఈ విధంగా అరకొరా నిధులు పూర్తిస్థాయిలో విడుదల చేయకపోవడం వల్ల విశ్వవిద్యాలయాలు ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. తద్వారా ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో విశ్వవిద్యాలయాలకు ప్రకటించేటువంటి ర్యాంకుల్లో విశ్వవిద్యాలయాల ర్యాంకులు దిగజారిపోతున్నాయి. ఉదాహరణకు వందేళ్ళ చరిత్ర కలిగి ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాక్ గుర్తింపులో వెనుకబడింది. నిధుల కొరత ఒక సమస్య అయితే విశ్వవిద్యాలయాలలో వివిధ దశల్లో బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీలు సుమారు 5 వేలకు పైగానే ఉన్నాయి. రెగ్యులర్ ఫ్యాకల్టీ లేక కాంట్రాక్టు, పార్ట్ టైం ఫ్యాకల్టీతో బోధనను కొనసాగిస్తున్నారు. గతంలో మాదిరిగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు లేవు. ప్రస్తుతం ప్రైవేటు విశ్వవిద్యాలయాలు ఏర్పాటు కావడంతో అవి కూడా తగ్గిపోయాయి. దీని ద్వారా కూడా విశ్వవిద్యాల యాలకు వచ్చేటువంటి ఆదాయానికి గండిపడింది. ఒకవైపు అనువైన ఫీజులు అంటూనే మరొకవైపు నచ్చిన రీతిలో ఫీజుల విధానాన్ని రూపొందించుకునేటువంటి స్వేచ్ఛను ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు ఇవ్వడంతో అడ్మిషన్లు పెరిగాయి. కొత్త కోర్సులు, కొత్త ప్రయోజనాలు కూడా దీనికి ఒక ప్రధాన కారణం. కొంతమంది విద్యార్థులు విదేశీ విద్యపై మక్కువ చూపడంతో కూడా స్వదేశంలో ఉన్నటువంటి విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు తగ్గడానికి ఇది కూడా ఒక కారణం. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులను కేటాయించాలి. రెగ్యులర్ ఫ్యాకల్టీని నియమించాలి. వీటితోపాటు విశ్వవిద్యాలయాల్లో ఉన్నటువంటి ఖాళీలను భర్తీ చేయాలి. అధ్యాపకులకు సైతం కొత్త కోర్సులు, కొత్త టెక్నాలజీకి సంబంధించినటువంటి అవగాహనను కల్పించాలి. విద్యార్థులకు తగినంత ఫెలోషిప్ అందజేయడమే కాకుండా నూతన పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు కూడా జరుగుతాయి. అప్పుడే విద్యావ్యవస్థ మెరుగుపడుతుంది. ఈ విధంగా విద్యా ప్రమాణాలు పెంచినట్లయితే విద్యార్థులు వారు అనుకున్నటువంటి గమ్యాన్ని చేరగలుగుతారు. అప్పుడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఆ దిశగా తగిన నిధులు సౌకర్యాలు పరిశోధన అవకాశాలు అందజేయడంతో పాటు, ప్రైవేటు విశ్వవిద్యాలయాలపైన నియంత్రణకు కఠినమైనటువంటి నిబంధనలు అమలు చేయాలి. అప్పుడే విశ్వవిద్యాలయాలు మెరుగుపడతాయి.

# ఉప్పల్ లో చలివేంద్రాన్ని ప్రారంభించిన రాగిడి లక్ష్మారెడ్డి






**ఉప్పల్,ఏప్రిల్ 18 (సూర్యరేఖ)** ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఉప్పల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఉప్పల్ సబ్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంటరీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మజ్జిగ,చల్లని మంచినీరు ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. వేసవికాలంలో తీవ్ర ఎండల కారణంగా ప్రతి ఒక్కరి దాహార్తిని తీర్చాలని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని సూచించారు.ఉప్పల్ బస్ స్టాప్ లో చలివేంద్రం ఏర్పాటు చేయడం ప్రయాణికులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని పిల్లి నాగరాజును ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళా నాయకురాళు ,,స్థానికులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మను దహనం చేసిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు





**ఉప్పల్,ఏప్రిల్ 18 (సూర్యరేఖ)** ఈడి సోనియా రాహుల్ గాంధీ,లపై చార్జి సీట్ లో పేరు నమోదు చేయడం నిరసిస్తూ శుక్రవారం రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుర్వి మురళి గౌడ్,ల ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామంతపూర్ మెయిన్ రోడ్ లో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సోనియా,రాహుల్ గాంధీపై ఈడీ కేసులను తక్షణమే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు.మోదీ ప్రభుత్వం చట్టం అతిక్రమించి కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులు పెట్టి,రాజకీయ దృష్టికోణంలో వారిని లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్గాంధీ,ల పేర్లను ఈడీ చార్జిషీట్లో నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి, ఏఎస్ రావునగర్ మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి,గడ్డం రవికుమార్, బౌరంపేట కృష్ణ ,బొజ్జ రాఘవ రెడ్డి,ఐకాన్ మోహన్ రెడ్డి,ఎన్ ఎస్ యుఐ మాజీ నేషనల్ కో-ఆర్డినేటర్ వినోద్ ముదిరాజ్ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు పత్తి కుమార్,ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పి.కోటేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బోజు బిక్షపతిచారి పబ్బు గణేష్, బెజ్జం యాదగిరి,కిషన్ నాయక్ బాల నరసింహ కుందనపల్లి నరసింహ,ప్రకాష్ రాజేష్ వాసు సతీష్, సింగం కిరణ్ మురళి సాయి ముదిరాజ్ పూస మల్లికార్జున్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి







**ఉప్పల్,ఏప్రిల్ 18(సూర్యరేఖ)** చిలుకానగర్ డివిజన్ ఆదర్శనగర్ లోని బీర్ శబ్బా చర్చ్ లో పాస్టర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.సందర్భంగా ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి పార్లమెంటు ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు.చర్చిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని ఏసుక్రీస్తు ఆశీర్వచనాలు రాగిడి లక్ష్మారెడ్డి పొందారు.అనంతరం మాట్లాడుతూ... మనుషుల పాప విమోచన కొరకు ఏసుక్రీస్తు శిలువపై త్యాగం చేసిన పవిత్రమైన రోజని ఆయన తెలియజేస్తూ ప్రతి ఒక్కరికి గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీర్ శబ్బా చర్చ్ సభ్యులు కరిపే సంతోష్,పిల్లి నాగరాజు,పల్లె రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు ఉప్పల్ లో విద్యుత్ సరఫరాకు అంతరాయం..

**ఉప్పల్,ఏప్రిల్ 18(సూర్యరేఖ)** శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా ఈనెల 19వ తేదీ శనివారం 11 కెవి సరస్వతినగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి 10:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ బగాయత్ ఏఈ బి.కిరణ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఆ సమయంలో సరస్వతి కాలనీ,ఆర్టిఏ ఆఫీసు లైన్,ఎస్వీఎం హోటల్ లైన్,నాగోల్ మెట్రో లైన్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు.అలాగే 11 కెవి బాగా ఫీడర్ పరిధిలో సాయంత్రం నాలుగు గంటల నుండి నాలుగున్నర గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు.ఆ సమయంలో ఉప్పల్ బాగాయత్ ఆరెంజ్ ఆర్ట్ అపార్ట్మెంట్స్,మెట్రో ప్రాజెక్ట్ లైన్, హెచ్ఎండి లేఔట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు. విద్యుత్ వినియోగదారులు, వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




### హబ్సిగూడ సెక్షన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

**విద్యుత్ శాఖ ఏఈ వి.గణేష్**




**ఉప్పల్,ఏప్రిల్ 18(సూర్యరేఖ)** సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా ఈ నెల 19వ తేదీ శనివారం హబ్సిగూడ సెక్షన్ పరిధిలో 11 కె.వి. స్నేహపురి ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అప్పిగూడ విద్యుత్ శాఖ ఏఈ వి.గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆ సమయంలో స్నేహపురి కాలనీ,శ్రీనగర్ కాలనీ,భవానినగర్ రోడ్ నెంబర్ 3,4,5 (పార్ట్ ),పి టి కాలనీ,నాచారం మెయిన్ రోడ్డు నుండి హెచ్ డిఎఫ్ సి బ్యాంక్,మజీద్ వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ విజ్ఞప్తి చేశారు.

### బెతెస్తా ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ..




**మందమర్రి,ఏప్రిల్ 18, (సూర్యరేఖ)** గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకుని బెతెస్త వాలంటరీ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.పట్టణంలోని పాలచెట్టు ప్రాంతంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె ఆనంద్ మాట్లాడుతూ...కరుణామయుడు, ప్రేమామయుడు దయామయుడు సర్వ సృష్టికర్త అయిన దేవుడు భూమిపై మనిషిగా పుట్టి మనుషులందరి పాప విముక్తి కోసం సిలువపై మరణించిన రోజే గుడ్ ఫ్రైడే అని తెలిపారు.సర్వ మానవాళి రక్షణ కోసం ప్రభువైన ఏసుక్రీస్తు తన ప్రాణాలను తునప్రాయంగా అర్పించిన మహనీయుడని కొనియాడారు.యుగకర్త ఏసుక్రీస్తు సర్వ మానవాళి శ్రేయస్సు కోసం శిలువ మరణం పొందిన రోజును శుభ శుక్రవారంగా పాటిస్తారని, దీనిలో భాగంగానే పట్టణ ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు స్టీఫెన్,డబ్ల్యు సురేందర్ సిహెచ్.మల్లేష్, జాన్,తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభను విజయవంతం చేయాలి..

**బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిట్టి రమేష్**



**నిజాంపేట,ఏప్రిల్18(సూర్యరేఖ)** ఈ నెల 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభను విజయవంతం చేయాలని నిజాంపేట మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రైతు జిట్టి రమేష్ అన్నారు.ఆయన ఈ సందర్భంగా మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఆనందంతో జీవించారని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజలు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నార న్నారనీ,రైతు బంధు లేక, సమయానికి పింఛన్లు ఇవ్వక అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే నేడు కంటికి కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు,ఉచిత పథకాలు కాదని అవి ఉత్త పథకాలే అన్నారు.మండలంలోని కాకుండా రాష్ట్రంలో కూడా ఎక్కడ చూసినా వరి పంటలు ఎండిపోతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వము పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని,అది మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందని,మళ్ళీ ఒకసారి బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ప్రభుత్వంలోకి తీసుకురావడం ఖాయమన్నారు.బీఆర్ఎస్ మంజూరు చేసిన పథకాలను పేరు మార్చుకుంటూ వారి పేరు పెట్టుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వము మండలానికి ఏమి కొత్తగా కట్టించారో చూపెట్టాలని అన్నారు.ఇప్పటికైనా అభివృద్ధిపై సంక్షేమంపై దృష్టి పెట్టాలని సూచించారు.

# హబ్సిగూడ డివిజన్ లో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ







**ఉప్పల్,ఏప్రిల్ 18(సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ టీవీ స్టూడియో,పి.ఎస్.కాలనీ, గణేష్ నగర్,లలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీని ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ...భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ ని "అవమానించేలా" పార్లమెంటులో హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ అధిష్టానం పిలుపుతో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి.విజయ్ కుమార్ ఆదేశాలతో డివిజన్ కో-ఆర్డినేటర్ పసునూరి ప్రకాశ్ రెడ్డి నేతృత్వంలో హబ్సిగూడ డివిజన్ టీవీ.స్టూడియో పి.ఎస్ కాలనీ గణేష్ నగర్ కాలనీలలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లోహబ్సిగూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల శ్రవణ్ రెడ్డి,మురళీ కృష్ణ ముదిరాజ్, చింతల బాబు ఉపేందర్ రెడ్డి శ్రీనివాస్ చారి కిషోర్ మల్లు నాయక్ గంగ సాలోమాన్ జావీద్ రాజు అన,వాసు నాయక్ సంపత్ సురేష్ రఘు సీదులు, సబ్బీర్ ముస్తఫా చైతన్య లక్ష్మి సంధ్య సంజీవ్, నర్సింగ్ రావు కిరణ్, బాబీ చోట,శ్రీకాంత్ అఖిల్ అస్లాం ఇర్ఫాన్ భాస్కర్ సాయి ఖలింమ్ రాము లలితా సురేఖ జానకి హసీనా కమ్లి సునీత లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం అపార నష్టం..



తడిసిన వరి ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి..
ఈదురు గాలులకు నేలరాలిన మామిడికాయలు..
కొనుగోలు కేంద్రాలలో త్వరతగతిన కాంటలను ప్రారంభించాలి..





**నిజాంపేట,ఏప్రిల్18(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా శుక్రవారం ఈదురుగాలులు పిడుగులతో కూడిన భారీ వర్షం కురిసింది.ఈ అకాల వర్షానికి నిజాంపేట సబ్ మార్కెట్ యార్డులో ఆరబోసిన వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయ్యాయి.దీనితో పాటు చల్మెడలో ఈదురు గాలులకు మామిడికాయలు నేలరాలాయి,రోడ్లపై ఎండబోసిన మొక్కజొన్న కూడా పూర్తిగా తడిసిపోవడంతో రైతులు బోరున విలపించారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ కొనుగోలు కేంద్రాల వద్ద కాంటలు ప్రారంభించకపోవడంతో ఈ అకాల వర్షాలకు ఎండబోసిన వరి ధాన్యం పూర్తిగా తడిసిపోయాయని రైతులు ఆరోపిస్తున్నారు.ఇకనైనా కొనుగోలు కేంద్రాల నిర్వహకులు త్వరితగతిన కాంటాను ప్రారంభించినట్లయితే రైతులకు నష్టం జరగకుండా ఉండేదన్నారు. మండలంలో అన్ని గ్రామాలలో పంట పొలాలు కోతకు వచ్చాయని చాలామంది రైతులు వరి పనులలో నిమగ్నమై పోయారని,రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ అకాల వర్షాలకు తడిసిన వరి ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

**- కాంటాలు ప్రారంభించినట్లయితే రైతులకు నష్టం వాటిల్లేది కాదు..**

**- గరుగుల సుధాకర్ నిజాంపేట రైతు**

కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు ప్రారంభించినట్లయితే ఈ అకాల వర్షాలకు రైతులకు నష్టం జరగకుండా ఉండేది.నాలుగు ఎకరాల పంట పొలం త్వరగా కోతకు రావడంతో సబ్ మార్కెట్ యార్డులో పోసి నాలుగు రోజులు గడుస్తున్న కాంటాలు ప్రారంభించకపోవడం ఈ అకాల వర్షాలకు కళ్ళంలో ఎండబోసిన వరి ధాన్యం పూర్తిగా తడిసిపోవడం జరిగింది.ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తడిసిన వరి ధాన్యం కూడా కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని,అలాగే కొనుగోలు కేంద్రాలలో కాంటాలు త్వరత గతిన ప్రారంభించాన్నారు.

# అకాల వర్షానికి తడిసిన ధాన్యం,విరిగిన చెట్లు





**చేగుంట,ఏప్రిల్ 18(సూర్యరేఖ)** చేగుంట మండలం పెద్ద శివనూరులో వడియారం, మక్క రాజుపేట,గాలి దుమారానికి ఇంటిపై కప్పు రేకులు ఎగిరిపోయాయి.చేగుంట మండలంలోని సాయంత్రం కురిసిన అకాల వర్షం,వడగండ్ల, ఈదురు గాలులకు చేగుంట,వరి ధాన్యం రేకుల షెడ్లు వరి చేను చెట్లు విరిగి నెల కొరికాయి. వడియారం పెద్ద శివనూర్,షేర్ పల్లి, సంకాపూర్, జప్తి శివానూర్, మక్క రాజుపేట గ్రామాల్లో వడగండ్ల వాన గాలి దుమారంతో రైతులు తీవ్ర నష్టపోయారు.చేగుంట జాతీయ రహదారిపై రైతులు ఆరబెట్టిన ధాన్యం అకాల వర్షంతో ధాన్యం తడిసి ముద్దయ్యాయి. ధాన్యం కొట్టుకపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆరుగాలం కష్టపడి చేతికి వచ్చిన పంట అమ్ముకునే సమయంలో అకాల వర్షంతో రైతు పండించు ధాన్యం తడిసి దాన్యం కొట్టకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు.

## ఎస్ఐని సన్మానించిన ఆరోగ్యమే మహాభాగ్యం టీం సభ్యులు..




**నిజాంపేట,ఏప్రిల్18(సూర్యరేఖ)** మండల నూతన ఎస్ఐగా పదవి బాధ్యతలు చేపట్టిన బండి.రాజేష్,ను ఆరోగ్యమే మహాభాగ్యము టీం సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి మెమెుంటోస్ ను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...గ్రామంలో గ్రామస్తులందరూ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు ఆరోగ్యమే మహాభాగ్యం టీం సభ్యులు ఓపెన్ జిమ్ ను ఏర్పాటు శుభ సూచికమన్నారు.అదేవిధంగా గ్రామంలో ప్రతి ఒక్క షాపు వద్ద సిసి కెమెరాల ఏర్పాటు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్యమే మహాభాగ్యం టీం సభ్యులు జిపి స్వామి, జీడి తిరుపతి గౌడ్,సిద్ధరాంరెడ్డి,వినయ్ గౌడ్, శనగపల్లి తిరుపతి,బట్ట మహేష్,నాయిని వెంకటేశం,జీడి యాద గౌడ్,గుడ్ల శ్రీకాంత్,గరుగుల సుధాకర్,గెరిగంటి బాబు,జాల శ్రీకాంత్,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## నేడే దళిత హక్కులు సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు..



**నిజాంపేట,ఏప్రిల్18(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని వంజరి సంఘం కమ్యూనిటీ హాల్ లో జరగబోయే ఏప్రిల్ మాసం మహనీయుల జయంతి ఉత్సవాల్లో భాగంగా దళిత హక్కులు, సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సును డిబిఎఫ్,ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా జిల్లాఎస్సీ కార్పొరేషన్ డిడి శశికళ,డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పీ శంకర్ హాజరవుతున్నారు.ఈ కార్యక్రమానికి మండలంలో ఆయా గ్రామాలలో ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ యువత సదస్సుకు సకాలంలో హాజరై సంక్షేమ పథకాలు హక్కులుపై అవగాహన చేసుకొంటారని,అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్,ఎమ్మార్పీఎస్ టీఎస్ అధ్యక్షులుగరుగుల శ్రీనివాస్,మాజీ ఉపసర్పంచ్ కొమ్మటబాబు, మేకల రమేష్,బ్యాగరి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గ పెద్దమ్మ పెద్దిరాజు కళ్యాణం..



**కామారెడ్డి,ఏప్రిల్ 18(సూర్యరేఖ)** పెద్దమ్మ పెద్దిరాజు కళ్యాణం మహాస్థావనికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఇలియాస్అలీ సమర్పించారు.ఈ సందర్భంగా మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ...అమ్మవారి చల్లని చూపు ప్రజల అందరిపై తప్పక ఉంటుందని పేర్కొన్నారు ఈ కళ్యాణ మహెూత్సవంలో పాల్గొనడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు.ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని తెలిపారు.తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన వన దేవతల పండుగల విశిష్టతను భావితరాలకు అందజేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు.అమ్మవారి ఆశీస్సులతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని,అందరి సంక్షేమం కోరుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి,నారెడ్డి మోహన్ రెడ్డి,అనంతరెడ్డి,తిరుమల్ గౌడ్,ఐరేని నర్సయ్య, మధు,అబ్రబోయిన స్వామి, అంతంపల్లి సుధాకర్ రెడ్డి,నరసింహారెడ్డి,గాల్ రెడ్డి, శ్రీకాంత్,ఐరేని సందీప్,తదితరులు పాల్గొన్నారు.

# "పర్యావరణ పరిరక్షణ, మానవ రహిత వ్యవసాయంల దిశగా పరిశోధనలు సాగాలి"





**వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య**

**రాజేంద్రనగర్,ఏప్రిల్18(సూర్యరేఖ)**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన,విస్తరణ సలహా మండలి 48వ సమావేశం శుక్రవారం రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియం సెమినార్ హాల్‌లో జరిగింది.విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.దీనిలో విశ్వవిద్యాలయ బోధన సిబ్బంది శాస్త్రవేత్తలు,రైతులు,ఉద్యాన, పశుసంవర్ధక విశ్వవిద్యాలయ ప్రతినిధులు పాల్గొన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సంస్థలు, వ్యవస్థలూ మారాలని జానయ్య అన్నారు. అధునాతన సవాళ్లని ఎదుర్కొనేందుకు భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఎప్పటికప్పుడు పునర్వ్యవస్థీకరణ చర్యలు చేపడుతుందని అదే విధంగా తాను ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత విశ్వవిద్యాలయంలో మార్పులకి శ్రీకారం చుట్టానన్నారు.వీటిని దశలవారీగా చేపడుతున్నానన్నారు.ఒకప్పుడు ఆహార భద్రత కోసం అధిక దిగుబడి విధానాలు అవలంబించామన్నారు.అందుకోసం నీటిపారుదల ప్రాజెక్టులు నిర్మించి ఎరువుల ఫ్యాక్టరీలు విరివిగా స్థాపించామని వివరించారు. అందువల్ల నేడు అన్ని ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగిందన్నారు.1947-50ల మధ్యకాలంలో దేశం సాధించిన దిగుబడులు నేడు తెలంగాణ ఒకటే సాధిస్తుందన్నారు.మారిన వాతావరణ పరిస్థితులు, ఉత్పత్తి పెరుగుదల కారణంగా నేడు కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయని జానయ్య అన్నారు.సహజ వ్యవసాయం,సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డ్రోన్లు రోబోటిక్ టెక్నాలజీ వినియోగాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆ దిశగా పరిశోధనలు సాగాలని జానయ్య సూచించారు. అదేవిధంగా ప్రకృతి పరిరక్షణకు అనువైన విధానాల్ని తీసుకురావాలన్నారు.దేశవాళీ వంగడాల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఇద్దరు ముగ్గురు రైతులకి విశ్వవిద్యాలయం తరఫున నాణ్యమైన విత్తనాలు అందించనున్నామన్నారు. 2047 నాటికి మానవ రహిత వ్యవసాయం రానున్నదన్నారు.రాష్ట్రంలోని అధిక ఆహార ఉత్పత్తులని ఎగుమతి చేయడానికి ఉన్న అవకాశాల్ని అందిపుచ్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యల్ని తీసుకుంటుందని..ఈ అంశంలో విశ్వవిద్యాలయం నాలెడ్జ్ భాగస్వామిగా ఉండనుందన్నారు.రాష్ట్రం నుండి ప్రతి ఏటా సుమారు రూ.20వేల కోట్ల విలువ గల బియ్యాన్ని ఎగుమతి చేసే అవకాశం ఉందని..కానీ అందుకు అవసరమైన వనరులు లేవన్నారు.ఆహార ఉత్పత్తులకి విలువ జోడింపుకు అవసరమైన పరిశోధనలపై దృష్టి పెట్టాలని జానయ్య సూచించారు.పరిశోధన,విస్తరణలకు సంబంధించి 2022-23,2023-24 నివేదికలని పరిశోధన సంచాలకులు డాక్టర్ బలరాం,విస్తరణ సంచాలకులు డాక్టర్ యాకాద్రి సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా రైతులు తమ అభిప్రాయాలు పంచుకున్నారు.ఉపకులపతి జానయ్య ఇతర అధికారులతో కలిసి విశ్వవిద్యాలయం ఎలక్ట్రానిక్ విభాగం వివిధ అంశాలపై రూపొందించిన సిడి,లని విడుదల చేశారు.రిజిస్ట్రార్ డాక్టర్ జిఇ సిహెచ్. విద్యాసాగర్ వందన సమర్పణ చేశారు.

# ఇందిరా పార్క్ లో మహాధర్నా..






**శివంపేట,ఏప్రిల్18 (సూర్యరేఖ)** ఇందిరాపార్క్ దగ్గర మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఈ సభకు ముఖ్య అతిథులుగా ప్రముఖ సంఘ సేవకులు, విప్లవ కారుల ఉద్యమ నాయకులు,బీసీ నాయకులు బండారి గంగాధర్, తెలంగాణ మొదటి స్పీకర్ మధుసూదనా చారి,కాంగ్రెస్ పార్టీ బీసీ ఆల్ ఇండియా కార్యదర్శి హనుమంత రావు,బీసీల ఆజాది విప్లవ నాయకుడు ఆర్.కృష్ణయ్య,హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు పర్వతం సతీష్,ఓబిసి ఇంటెలెక్చ్యువాల్ ఫోరం అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ,తదితరులు అతిరథ మహారత భగీరథులు ఈ సభకు విచ్చేసి తెలంగాణలో 42 శాతం బీసీల వాటాకై అసెంబ్లీలో ప్రవేశపెట్టిన అటువంటి బిల్లును పార్లమెంట్లు నైన్ షెడ్యూల్ అమలుపరిచి దేశవ్యాప్త జనగణలలో కుల గణన జరపాలని,గత సుమారు 19 రోజుల నుండి ఢిల్లీలో అమర నిరాహార దీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వర పటేల్‌కి ఈ సభ నుంచి పూర్తి సంఘీభావం తెలిపారు.త్వరలో ఒక అఖిలపక్ష కమిటీని వేసి భారీ ఎత్తున ఢిల్లీకి వెళ్లి వారి యొక్క దీక్షను విరవంపచ్చేయాలని చెప్పి ఈ సభను ఉద్దేశించి కోరనైనది.

# పిట్టలకు నీళ్ల బుట్టలు..

**మూగ ప్రాణులను ఆదుకోండి..**

**జస్టిస్ లక్ష్మణ్**

**రాజేంద్రనగర్,ఏప్రిల్18(సూర్యరేఖ)** మండే ఎండలు కసిరే కాలంలో పిట్టలకు,ఇతర మూగ జీవాలకు చల్లని నీటిని అందించే కార్యక్రమానికి అత్తాపూర్ డివిజన్ చింతకుంట పార్క్ వాకర్స్ శ్రీకారం చుట్టారు.ప్రముఖ జస్టిస్ ఎం.లక్ష్మణ్ శుక్రవారం ఉదయం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఎండాకాలంలో పక్షులు,ఇతర ప్రాణుల దాహార్తిని తీర్చుడానికి వాకర్స్ స్వచ్ఛందంగా నీటి తొట్టెలు,వాటర్ పాట్స్ విస్తృతంగా ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రశంసించారు.పర్యావరణ పరిరక్షణ వంటి, వన్యప్రాణుల సంరక్షణ వంటి స్ఫూర్తిదాయకమైన





కార్యక్రమాలకు పౌర సమాజం సహకరించాలని పిలుపునిచ్చారు. సామాజిక కార్యకర్త,సీనియర్ జర్నలిస్ట్ మేడం మధుసూదన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వాకర్స్,పుర ప్రముఖులు సుబ్బరాజు,జైతారం జగన్మోహన్ రెడ్డి,నల్లింగ రమేష్,నరసింహులు బీట్కూరి సతీష్ సురేందర్, మల్లేష్,ఎం.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చేతికొచ్చిన రైతుల పంట..అకాల వర్షంతో అన్నదాత ఆవేదన..



**శివంపేట,ఏప్రిల్ 18 (సూర్యరేఖ)** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో శుక్రవారం భారీ వర్షాలు,వనగల్లు పడడంతో గ్రామంలో పంట నష్టం జరిగింది.దీంతో గ్రామంలోని రైతులకు న్యాయం జరిగేలా చెయ్యాలని ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర మురళి గౌడ్,పెద్దపులి సతీష్,పిల్లి మధు,ఏఈ అగ్రికల్చర్ ఆఫీసర్ మౌనిక పిలిపించి నష్టపోయిన రైతుల పేరులను నమోదు చేసుకుని వారికి నష్టపరిహారం వచ్చేలా చూస్తామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో దాసరి బక్క పోచయ్య,మంగళి శ్రీనివాస్,బబ్బురి వెంకటేశం,పిల్లి మధు, గుర్రాల శంకర్,సంద్ర వేణు,కర్రే శ్రీకాంత్, నష్టపోయిన రైతులు, గ్రామస్తులు ఉన్నారు.

## చెరువు కట్టపై రోడ్డుకి మరమ్మత్తులు..



**శివంపేట,ఏప్రిల్ 18 (సూర్యరేఖ)** 'సూర్యరేఖ' పత్రికలో ప్రచురించిన "ప్రభుత్వాలు మారిన మారని దుస్థితి "కథనానికి స్పందించిన మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా పెద్ద చెరువు కట్టపైన గుంతలను వారి సొంత నిధుల నుండి మొరంతో గుంతలు మరమ్మతులు చేయించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పత్రాలు శ్రీనివాస్ గౌడ్,తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్,తాజా మాజీ వార్డు సభ్యులు వంజరి కొండల్,ముయ్యడి సింహం పిఎంజి యువసేన సభ్యులు పైనం యాదగిరి,గోండ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో దళితరత్న అవార్డులు..



**రాజేంద్రనగర్,ఏప్రిల్18(సూర్యరేఖ)** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజేంద్రనగర్ సర్కిల్ కు సంబంధించిన పలువురు సంఘ సేవలను గుర్తించి వారికి దళిత రత్న పురస్కారాలు అందించారు.అవార్డులను తెలంగాణ శాసనమండలి చైర్మన్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ కార్యక్రమంలో దాసరి సత్యనారాయణ,ఎస్.లక్ష్మణ రావు,తోట హరి నర్సింహా,పంబల జనార్ధన్,మల్లపల్లి శ్రీశైలం,పత్యర నర్సింహులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వరి లలిత్,పత్యర రాజు డాక్టర్ వేము వందనం,రజినీగౌడ్,గొడుగు సంజీవ,కొత్తపల్లి సంతోష్ మల్కారం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో ఉన్న పాపాలను మోసిన ఏసుక్రీస్తు మరణమే గుడ్ ఫ్రైడే

**ప్రపంచానికి శాంతి దూత ఏసుక్రీస్తు సిస్టర్ షారోన్**



**బెల్లంపల్లి,ఏప్రిల్18(సూర్య రేఖ)**ప్రపంచంలో ప్రజలు చేస్తున్న పాపాలను మోసిన ఏసుక్రీస్తు మరణమే గుడ్ ఫ్రైడే అని కల్వరి మినిస్ట్రీస్ చర్చ్ సిస్టర్ షారోన్ అన్నారు.గుడ్ ఫ్రైడే సందర్భంగా బెల్లంపల్లిలోని కల్వరి మినిస్ట్రీస్ చర్చ్లో ప్రత్యేక ప్రార్థనల్లో సిస్టర్ షారోన్ ప్రసంగించారు.ఏసుక్రీస్తు పాపుల రక్షకుడని,ఆయనను నమ్మినవారు నిత్య జీవితం పొందుతారన్నారు. ప్రత్యేక ప్రార్థనలో పలు ప్రాంతాల నుంచి క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప్పల్ గణేష్ నగర్ చైతన్య భారతి హైస్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే







**ఉప్పల్,ఏప్రిల్ 18 (సూర్యరేఖ)** ఉప్పల్ గణేష్ నగర్ చైతన్య భారతి హైస్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా జరిగినది.ఈ గ్రాడ్యుయేషన్ డేకి ముఖ్య అతిథులుగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.ప్రీ ప్రైమరీ స్కూల్ పిల్లలు,యూకేజీ పిల్లలకు,ఫిఫ్త్ క్లాస్ అయిపోయిన విద్యార్థిని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే చేయడం జరిగినది. అదేవిధంగా పాఠశాలల్లోని వివిధ కేటగిరీలలో గెలుపొందిన విద్యార్థులందరికీ మెమొంటోస్ ముఖ్య అతిథులు చేతులమీదుగా ప్రతి ఒక్క విద్యార్థికి మెమొంటో ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ. పాఠశాలలో 2024 -2025 అకాడమీ ఇయర్లో జరిగినటువంటి ఇండోర్ అండ్ అవుట్డోర్ గేమ్స్ కి,15 ఆగస్టు,26 జనవరి వివిధ రకాల కేటగిరీ అనగా సంక్రాంతి ముగ్గులు డ్రాయింగ్ కాంపిటీషన్,శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రోగ్రామ్స్,క్రిస్మస్ సెలబ్రేషన్స్,దసరా సెలబ్రేషన్స్ బోనాలు సెలబ్రేషన్స్ రంజాన్ ఇఫ్తార్ విందు సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్నటువంటి విద్యార్థులకు ఫుడ్ ఫెస్టివల్ లో పాల్గొన్న విద్యార్థులకు అందరికీ మెమొంటోళ్లు ఇవ్వడం జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ వేములకొండ వెంకన్న గౌడ్ మాట్లాడుతూ. చైతన్య భారతి పాఠశాలని ఉప్పల్ మండల్ లో నెంబర్ వన్ పాఠశాలగా అన్ని రంగాలలో ప్రథమ స్థానంలో ఉంచడమే లక్ష్యంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ గాయత్రి పాఠశాల ఇంచార్జ్ షారుణ్ అగర్వాల్,పాఠశాల ఉపాధ్యాయులు,కాలనీ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ హస్నాబాద్ యువనాయకుడు సంగమేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు..




**అందోల్,ఏప్రిల్ 18(సూర్యరేఖ)** హస్నాబాద్ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ హనుమంత్ తమ్ముడు,బీఆర్ఎస్ యువనాయకుడు,పేద ప్రజల పెన్నిధి నిరుపేదల ఆశాకిరణం సంగమేష్ ముదిరాజ్ వేడుకలు గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు.గ్రామంలో ఏ చిన్న సమస్య ఉన్న పేద వారికీ ఎల్లవేళలా అండగా ఉంటూ తన చదువును సైతం పక్కన పేట్టి పది సంవత్సరాలనుండి ప్రజా సేవచేస్తూ అందరితో కలుపుగోలుగా కులమతాలకు,పార్టీలకతీతంగా ప్రతి ఒక్క చిన్న సమస్య పట్టించుకునే గొప్ప మహనీయుడని ఇలాంటి పుట్టినరోజులు ఇంకెన్నో జరుపుకోవాలని వారి కుటుంబానికి ఆ దేవుడు ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో చూడాలని గ్రామం ప్రజలు,యువకులు ఆశీర్వదించడం జరిగింది.ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువ నాయకుడు సంగమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. రాయకోడ్ మండలంలోని వివిధ గ్రామాల నుండి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# జై బాపు..జై భీమ్..జై సంవిధాన్ ను విజయవంతం చేయాలి





### సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్,ఏప్రిల్18(సూర్యరేఖ)** జై బాపు..జై భీమ్..జై సంవిధాన్ ను విజయవంతం చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మైలార్ దేవ్‌పల్లిలోని ఆయన నివాసం వద్ద డివిజన్ నేతలతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమానికి సంబంధించిన ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. అందరూ కలిసికట్టుగా ఉండి జై బాపు జై భీమ్ సమావేశాలకు విజయవంతం చేయాలన్నారు.నేటి నుంచి రాజేంద్రనగర్,శంషాబాద్,గండిపేట మండలాల్లో జై బాపు. జై భీమ్..జై సంవిధాన్ సమావేశాలు నిర్వహిస్తున్నామని,ఈ మేరకు పార్టీ శ్రేణులు తరలిరావాలన్నారు.శంషాబాద్,గండిపేట్ మండలాల నాయకులు,కార్యకర్తలు వాటిలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## 20 తారీకు రౌండ్ టేబుల్ సమావేశానికి నాయకులందరూ హాజరు కావాలి

**టిఎన్ టియుసి ప్రధాన కార్యదర్శి మని రామ్ సింగ్,జేఏసీ నాయకుల పిలుపు**



**బెల్లంపల్లి,ఏప్రిల్18(సూర్య రేఖ)** మంచిర్యాల జిల్లా కేంద్రంలో న్యూ డెమోక్రసీ ఐఎఫ్ టియు ఆఫీస్ లో కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మే 20 తారీకు జరగబోయే సమ్మెపై రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి మణిరాం సింగ్,జేఏసీ నాయకులు తెలిపారు.సమావేశానికి జేఏసీ నాయకులు,వివిధ సంఘాల నాయకులందరూ,కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని,మన హక్కులను మనమే సాధించుకోవాలని,అందరం ఒక్కటైతే కానిది ఏది ఉండదని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి





**పరిగి,ఏప్రిల్18(సూర్య రేఖ):** పరిగి నియోజకవర్గ పరిధిలోని పరిగి మండలం కాడ్లాపూర్ తండాలో స్థానిక నాయకులతో కలిసి శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి గుడి ప్రాంగణాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆయన మాట్లాడి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలి





### సెంటర్ నిర్వాహకులను ఆదేశించిన అదనపు కలెక్టర్ నగేష్

**నిజాంపేట,ఏప్రిల్18(సూర్యరేఖ)** ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతి రోజు కేంద్రాలను పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం నిజాంపేట మండలం వెంకటాపూర్ ఐ.కె.పి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ ఐకెపి కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు తను సూచనలు చేస్తూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఓపీఎంఎస్ లో వివరాలను నమోదు చేయాలన్నారు.తద్వారా రైతులకు సకాలంలో డబ్బులు అందుతాయని అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం ఎట్టి పరిస్థితుల్లో కేంద్రంలో ఉండరాదు అన్నారు. రైతులు కేంద్రానికి తెచ్చిన ధాన్యాన్ని రిజిస్టర్లో నమోదు చేస్తూ ప్రతిరోజు తేమశాతం నమోదు చేయాలన్నారు.తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు.నిత్యం అధికారు లందరూ అప్రమత్తంగా ఉండాలని పౌరసరఫరాల శాఖ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించాలన్నారు.ఈ కార్యక్రమంలో సీసీ లక్ష్మి,ఐకెపి నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ చొరవ





**మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**

**మణికొండ,ఏప్రిల్18(సూర్యరేఖ)**ప్రజల సమస్యల పరిష్కారానికి మణికొండ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ తరపున గుడ్ మార్నింగ్ ఎంతోగానో దహదం చేస్తుందని మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు.శుక్రవారం మణికొండలో భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజాబిప్రాయ సేకరణను సెక్రటేరియట్ కాలనీ,శ్రీరామ్ నగర్ వీధులలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు.అందులో భాగంగా మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ఐటి హబ్ కు 450 ఎకరాలు స్థలం కేటాయించడం సబబే కానీ,జిహెచ్ఎంసి కంటే రెండు మూడింతల ఆస్తి పన్ను వసూలు చేస్తున్నట్లు తెలిపారు.త్రాగునీటి సౌకర్యం కొరకు రిజర్వాయర్ లకు గాని,విద్యార్థులకు కావలసిన కాలేజీకి కానీ,ప్రజా అవసరాలను తీర్చే కూరగాయల మార్కెట్ కు కానీ,బస్ డిపోకు కానీ,ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్న వీధి కుక్కలకు షెల్టర్ షెడ్ గురించి గాని,ప్రభుత్వ పాలనకు కావలసిన కార్యాలయాలకు కానీ తదితర ప్రజల సౌకర్యార్థం స్థలం కేటాయించడంలో చిత్తశుద్ధి కొరవడిందని మండిపడ్డారు.వీధి దీపాలు కూడా సరిగా వెలుగడం లేదనీ,దీంతో రాత్రి కాగానే ఆకతాయి పిల్లలు మద్యం సేవించి మోటారు వాహనాలను ఇష్టానుసారం నడుపుతున్నారని అందుకు గాను రాత్రి సమయంలో స్త్రీలు పిల్లలు వయోవృద్ధులు ఇండ్ల బయటకు వెళ్లడానికి జంకుతున్నార న్నారు. పవర్ ఫ్లక్చ్యుయేషన్ తీవ్రంగా ఉండడం వలన ఇంటిలోని విలువైన పరికరాలు దెబ్బ తింటున్నాయని, ఇంటి ముందు వివిధ రకాల కేబుల్ వైరులతో ముడిపడి ఉన్నాయని ప్రత్యేకించి వీధి నంబర్ 3 కూడలిలో వైర్లతో పాటు ప్లాస్టిక్ డబ్బాలు తగిలించిన కారణముగా ప్రమాదం సంభవించే ఆస్కారం ఎంతైనా ఉందని తెలియపరిచారు. సఫాయి కర్మచారులను అధికారులు వేధిస్తూ వీధి శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వకుండా కేవలం వారానికి ఒక పర్యాయం వీధులను శుభ్రపరచడంతో స్థానికులకు అసౌకర్యంగా మసులుకుంటున్నారని వాపోయారు.మంచినీటి సరఫరా మొత్తం లైన్ మెన్ ల ఇష్టారాజ్యంగా సాగుతుందని వేళాపాల లేకుండా ఇస్టానురీతిగా వ్యవహరిస్తూ పెత్తనం చెలాయిస్తున్నారని స్థానిక ప్రజలు అసంతృప్తిని వెల్లిబుచ్చారు.డ్రైనేజి వ్యవస్త కూడా అంతంత మాత్రమేనని తెలియపరిచారు. వీధి చివర బార్,వైన్స్,హొటల్ కారణంగా ట్రాఫిక్ సమస్య తీవ్రముగా ఉందని తెలిపారు. ప్రతి సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు కుంబగళ్ళ ధనరాజ్,గుట్టమీది నరేందర్,అందే లక్ష్మణ్ రావు,బుద్ధోలు బాబు మాల్యాద్రి నాయుడు,బిట్లుగు రాజు ఉపేంద ర్నాథ్ రెడ్డి,సంఘం శ్రీకాంత్,శ్రీ హరి యాలాల కిరణ్,బండమీద మల్లేష్,భాను చందర్,బొడ్డు శ్రీధర్,శ్రీనివాస్ చారి ప్రసాద్, సుమనళిని చెరుకూరి బాలాజీ తిరుపతి మహమ్మద్ ఆరిఫ్,జైరామ్,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# తై బజార్ పేరుతో రైతులను నిలువు దోపిడీ







**ఇష్టారీతిగా వ్యవహరిస్తున్న తై బజార్ యాజమాన్యం..**
**= మార్కెట్లో రైతుల గోస పట్టదా ?**
**= తైబజార్ పేరు మీద అక్రమ దోపిడి అరికట్టేది ఎవరు?**
**= కమిషనర్ కి తెలియకుండా జరుగుతుందా? తెలిస్తే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?**
**= వేలంపాట పూర్తయినప్పటికీ రసీదు ఎందుకు ఇవ్వడం లేదు ?**

**పరిగి, ఏప్రిల్ 18 (సూర్య రేఖ ):-** రైతు ఒక్కడే రాత్రి, పగలు కష్టపడుతూ పొట్టకూటి కోసం రోడ్డుపై ఎండ.. వానలను సైతం లెక్క చేయకుండా రైతు ఒక్కడే కష్టపడుతుంటాడు. ఎవ్వరికి అన్యాయం చేయకుండా న్యాయంగా మార్కెట్లో కూరగాయల అమ్ముతున్న రైతుల దగ్గర అక్రమంగా నియమనిబంధనలను ఉల్లంఘిస్తూ తై బజార్ పేరు మీదగా అధిక దోపిడీకి పాల్పడుతున్నారు.వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ పరిధిలో పొట్ట చేత పట్టుకొని మార్కెట్లో కూరగాయలు అమ్మే రైతుల దగ్గర అక్రమంగా నియమాలు ఉల్లంఘిస్తూ అధికంగా డబ్బులను వసూళ్లు చేస్తున్నారు.ఇదే విషయంపై గత వారంలో సంబంధిత మున్సిపల్ కమిషనర్ వెంకటయ్యకు సాక్ష్యాలు చూపిస్తూ రశీదు కూడా ఇవ్వట్లేదని ఫిర్యాదు చేసిన క్రమంలో కమిషనర్ స్పందించారు.పురపాలక సంఘం నిర్ణయించిన రేట్లు మాత్రమే తీసుకోవాలనీ నిర్ణయించిన రేట్లు విడుదల చేశారు.రసీదు స్థానంలో వైట్ పేపర్ పై పొందిన రుసుము, సంతకం చేసి ఇవ్వాలని తెలిపారు. నియమాలను ఉల్లంఘిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇదంతా తమకేది పట్టనట్టుగా మార్కెట్ కి మేమే రాజు,మేమే మంత్రి అనే తీరులో శుక్రవారం మళ్ళీ పరిగి మార్కెట్లో దౌర్జన్యంగా అదే తంతు కొనసాగిస్తున్నారు. ఎలాంటి రశీదు ఇవ్వకుండా వారికి ఇష్టం వచ్చినట్లుగా వసూళ్లకు పాల్పడుతున్నారు. కూరగాయలు అమ్మే రైతులకు బాత్రూంల సదుపాయం,కనీస త్రాగు నీటి సదుపాయం లేక రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా తై బజార్ యజమాన్యం ముక్కు పిండి వసూళ్లకు పాల్పడుతుంది.10 కిలోల కూరగాయలు ఉన్న రూ.40 ఇవ్వాల్సిందే అంటున్న తై బజార్ యజమాన్యం.ఇంత జరుగుతున్న రైతుల గోస కమిషనర్ కు పట్టదా..నిట్ట నిలువు దోపిడిని అరికట్టకుండా అన్ని తెలిసి చూస్తుంటే రైతులను ఆదుకునేది రైతులకు న్యాయం చేసేది ఎవరు..? అన్నదాత సుఖీభవ అని దీవించాల్సిన రైతుల దగ్గర వేలం పూర్తయినప్పటికీ ఇంతవరకు రసీదు ఇవ్వకుండా డబ్బులు ఎందుకు వసూళ్లు చేస్తున్నారు..?వేలం పూర్తయితే రైతుల బాధలు పట్టించుకోరా..?తై బజార్ వ్యాపారాల నుండి రైతులు పడుతున్న గోసను పట్టించుకోవాల్సిన అవసరం లేదా..? అంటూ పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదంతా కమిషనర్ కి తెలియకుండానే జరుగుతుందా?తెలిస్తే మరి చర్యలకు ఎందుకు వెనకాడుతున్నారని బాహటంగానే ప్రజల నుండి విమర్శలు వినబడుతున్నాయి.అడ్డగోలుగా వసూళ్లకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకోకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.ఈ వ్యవహారం ఇలాగే కొనసాగితే సంబంధిత సాక్షాదారులతో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు.కమిషనర్ ప్రకటనలకే పరిమితం అవుతారా లేదా రైతుల వైపు నిలబడి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారా? అనేది వేచి చూడాలి.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన అయిత పరంజ్యోతి



**చేగుంట,ఏప్రిల్18(సూర్య రేఖ)** చేగుంట మండల కేంద్రానికి చెందిన గోరంట్ల వెంకటేశం ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాసవి క్లబ్ చైర్మన్ అయిత పరంజ్యోతి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రమాదం జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.మృతి చెందిన వెంకటేశం దశదిన కర్మ కోసం తన వంతు సాయంగా ఒక క్వింటాల్ సన్న బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతితో పాటు పద్మశాలి సంఘం అధ్యక్షులు మ్యాకల రవికుమార్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూకంటి రాజా గౌడ్,పద్మశాలి సంఘం సభ్యులు శ్రీనివాస్,నాగులు,యాదగిరి,అశోక్,సతీష్,సంతోష్,కర్ర తిరుపతి,మైనార్టీ నాయకులు నదీమ్,బాసం శెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.


## గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు



**రామాయంపేట,ఏప్రిల్18(సూర్య రేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు శీలం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో గావ్ చలో బస్తి చలో కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా శుక్రవారం ఉదయం 3,10 వ వార్డులలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను,ప్రజలకు ఏ విధంగా సంక్షేమ ఫలాలు అందుతు న్నాయో వివరించారు.స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పోలీస్ దేవేందర్,రైల్వే బోర్డు మెంబర్ అల్లాడి రమేష్,మార్కు వెంకటేష్, దోమకొండ శ్రీనివాస్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## చిమ్మ చీకట్లో కాలనీవాసులు

**ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు**
**= వీధిలైటు వెలగక ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు**




**పరిగి,ఏప్రిల్18(సూర్యరేఖ)** వికారాబాద్ జిల్లా పరిగి మండలం మిట్టకోడూర్ గ్రామపంచాయతీలో 9,10 వ వార్డులలో వీధిలైట్లు వెలగక గత కొద్ది రోజుల నుండి కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు సంబంధిత పంచాయతీ కార్యదర్శికి వివరించిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంచాయతీలో పనిచేసే లైన్మెన్ బాలయ్యకు పలుమార్లు వివరించిన వివిధ కారణాలు చెబుతూ కాలయాపన చేస్తున్నారు తప్ప వీధిలైట్లు మాత్రం వేయడం లేదని కాలనీవాసులు మండిపడుతున్నారు.గ్రామంలో తమ కాలనీ చివర లో ఉండడంతో,చీకట్లో చిన్న పిల్లలు బయటికి వెళ్లాలన్నా చాలా ఇబ్బం దులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి కాలనీలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి చట్టం







ఎమ్మెల్యే రోహిత్ రావు

**రామాయంపేట,ఏప్రిల్18(సూర్య రేఖ)**భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి చట్టమని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.రామాయంపేట రైతువేదికలో భూ భారతి చట్టం రెవెన్యూ అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్ ఆర్డీఓ రమాదేవిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ..భూవివాదాల సత్వర పరిష్కారానికి భూ భారతి నూతన చట్టం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ధరణి విషయమై మాటను ఇచ్చారని ధరణి స్థానంలో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు,ప్రజలకు ఉపయోగపడే విధంగా నూతన భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో రైతులు,ప్రజల అభిప్రాయాలను తీసుకున్న తదపరి ఈ చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. రైతులు వారి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించే విధంగా పగడ్బందీగా ఈ చట్టాన్ని అమలు చేసేందుకు జిల్లాలో రెవెన్యూ యంత్రాంగం పనిచేస్తుందని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.రైతులు,ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలియజే శారు.ప్రతి పేదవాని ఆకలి తీర్చేందుకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.పేద విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించి వారు ఉన్నత స్థానంలో స్థిరపడాలనే ఉద్దేశంతో రామాయంపేట పట్టణంలో 25 ఎకరాలలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మించి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ..సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూ భారతి చట్టం మార్గదర్శకాలను రైతులు,ప్రజలకు తెలియజేసేందుకు జిల్లాలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.భూ భారతి చట్టంలో భూ సమస్యల పరిష్కారం కోసం కొత్త రూల్స్ వచ్చాయన్నారు. నూతన చట్టం రూల్స్ గురించి తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లకు ఆర్ఐలకు కలెక్టరేట్ లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ప్రతి ఒక్కరికీ నూతన భూ భారతి చట్టంలోని అంశాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. ఇంతకు ముందు ఉన్న ధరణిలో కోల్పోయిన భూ హక్కులు ఏవైతే ఉన్నాయో ఇప్పుడు వచ్చిన కొత్త చట్టంలో ఎలాంటి హక్కులు ఉన్నాయనేది తెలియజేసేందుకే ఈ సదస్సు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.సదస్సులో పాల్గొన్న రైతులు, ప్రజలు ఇంతకు ముందు ధరణిలో ఎలాంటి హక్కులు ఉన్నాయి,ఇప్పుడు భూ భారతి చట్టంలో ఎలాంటి హక్కులు ఉన్నాయనే అంశాల గురించి అడిగిన సందేహాలపై అవగాహన కల్పించారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా వచ్చిన భూ భారతి చట్టం గురించి ప్రజలకు,రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా స్థాయిలో రైతులకు ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా ఉచిత న్యాయ సేవలు అందిస్తామన్నారు.నూతన చట్టం ద్వారా తప్పులు సవరించుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే తహసీల్దార్ మొదలుకొని ఆర్డీఓ,కలెక్టర్ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. త్వరలోనే గ్రామ పాలన అధికారులను ప్రభుత్వం నియమించనుందన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి,మండల తహశీల్దార్ రజనికుమారి,మండల ఎంపీడీవో షాజీలోద్దీన్ మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ ప్రజా ప్రతినిధులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

మైలార్ దేవులపల్లి డివిజన్ అధ్యక్షుడు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కుర్మ




**రాజేంద్రనగర్,ఏప్రిల్18(సూర్యరేఖ)** భారత రాష్ట్ర సమితి 25 వసంతంలోకి అడుగు పెడుతున్న నేపథ్యంలో 25 వ రజతోత్సవ సభను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని,పెద్ద సంఖ్యలో పార్టీ కేడర్ పాల్గొనాలని మైలార్ దేవులపల్లి డివిజన్ అధ్యక్షుడు,మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ కుర్మ పిలుపునిచ్చారు.యువ నాయకుడు పి.కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 27న జరిగే రజతోత్సవ సభకు పోటీపడి రావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలు తెలంగాణలో మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారన్నారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డినగర్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమా వేశంలో పాల్గొని మాట్లాడారు.రాష్ట్రం అభివృద్ధి బాట పట్టాలంటే మరోసారి కేసీఆర్ కు అవకాశమివ్వాల్సిన అవసరం ఉందన్నారు.ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే తెలంగాణ రజతోత్సవ సభను ఘనంగా నిర్వహించేందుకు అందరూ కృషి చేయాలని కార్యకర్తలను ఉద్దేశించి పిలుపునిచ్చా రు.కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చిందని కానీ వాటిని అమలు చేయక ప్రజలను మోసం చేస్తోందని విమర్శించా రు.ఈ రాష్ట్రాన్ని నిజంగా అభివృద్ధి చేసిన నాయకుడు కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మారుమూల పల్లెలకూ నల్ల నీటిని అందించిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌దేనని అన్నారు.ప్రజల సమస్యల పరిష్కారా నికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండే నేత కేసీఆర్ అని కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంగా అధికారంలో ఉన్నా ప్రజల నిత్య జీవిత సమస్యలపై దృష్టి పెట్టలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నోముల రాము యాదవ్, యూత్ అధ్యక్షులు అక్కం రఘు రాజేష్ యాదవ్, సోమ శ్రీనివాస్ గుప్తా,మైసి రెడ్డి,ఉప్పల్ శ్రీను సూర్యం అరుణ్ ముదిరాజ్, రాజు దుర్గేష్ భగవాన్ దాస్ క్రాంతి,వెంకట్,రమణ,బాల్ రాజు అశోక్ కుమార్ సోమ సందీప్ గుప్తా,కార్తీక్ ముదిరాజ్, మంచర్ల చిరంజీవి,కొంపల్లి జగదీష్ ఈశ్వర్ ఏషాల వెంకటేష్,సుధీర్ కుమార్ నాగరాజ్ నరేష్ యాదవ్,భాస్కర్,భూదేవి,అరుణ రెడ్డి,ఉమ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మండేలా ఈశ్వర స్వామి వార్షికోత్సవానికి రావాలని ఆహ్వానం




**రామాయంపేట,ఏప్రిల్18(సూర్య రేఖ)** రామాయంపేట పట్టణంలోని శ్రీ మండేలా ఈశ్వర స్వామి వారి 30 వ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవం ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న సందర్భంగా రజక సంఘం పట్టణ నాయకులు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ కు శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా వారు ఆహ్వాన పత్రిక అందజేశారు.రజక సంఘం పట్టణ నాయకులు మాట్లాడుతూ. రామాయంపేట పట్టణంలో శ్రీ మండేలా ఈశ్వర స్వామి ఈ కళ్యాణ మహోత్సవానికి తప్పకుండా రావాలని స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ మీకు ఉంటాయని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ కార్యదర్శి పుట్టి అక్షయ్ కుమార్,వైస్ ఎంపీపీ సిద్ధరాంరెడ్డి, బిజెపి మాజీ పట్టణ అధ్యక్షుడు శంకర్ గౌడ్,రజక సంఘం పట్టణ కమిటీ సభ్యులు,లీలా గ్రూప్ సభ్యులు సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ బిఆర్ఎస్ సభను విజయవంతం చేయాలి

రజతోత్సవ సభ నేపథ్యంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం..

పట్లోల కార్తీక్ రెడ్డి



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 18** వరంగల్‌లో ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం అత్తాపూర్ లో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ నేపథ్యంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని, హామీలు నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెట్టి కాలం గడుపుతుందని అన్నారు. ఈ రాష్ట్రాన్ని పాలించే హక్కు ఒక్క కేసీఆర్ కే ఉందని ఆయన అన్నారు.అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజులు గడ్డు రోజులేనని పేర్కొన్నారు. తెలంగాణ సాధనే ధ్యేయంగా ఏర్పడ్డ బీఆర్ఎస్ గడిచిన 25 సంవత్సరాలు తెలంగాణ సాధన, అభివృద్ధి లక్ష్యంగా పనిచేసిందని అన్నారు. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో దేశంలోనే నంబర్‌వన్ రాష్ట్రంగా ఎదిగిందని తెలిపారు. రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని విమర్శించారు.నాయకులు కార్యకర్తలు, ఉద్యమకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. రజతోత్సవ సభ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో జరుగనుందని వెల్లడించారు.ఈ సమావేశంలో కోలన్ సుభాష్ రెడ్డి,అప్పారెడ్డి ముఖేష్,పుప్పాల లక్ష్మణ్, చిత్తారి,నరేందర్ రెడ్డి బంగి శీను, హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధ్వంసమైన వరి పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి..



**శివంపేట,ఏప్రిల్ 18 (సూర్యరేఖ)** శివంపేట మండలంలోని పలు గ్రామాలలో వడగండ్ల వాన బీభత్సవానికి తీవ్రంగా ధ్వంసం అయిన పంటలను నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పరిశీలించారు.ఆవేదన చెందుతున్న రైతులకు మనోధైర్యం చెప్పి పంట నష్టం ఇప్పిస్తామని రైతులకు భరోసాని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏవో లావణ్య,ఏఈఓ మౌనిక,ఆర్ఐ కిషన్,జిల్లా కోఆప్షన్ నెంబర్ మన్సూర్, నాయకులు నరసింహారెడ్డి,చింత స్వామి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల బరిలో కవిత

**కరీంనగర్ :** పార్టీ మారితే పవర్ వస్తుందనుకున్న ఎమ్మెల్యేలను అనర్హత వేటు టెన్షన్ వెంటాడుతోంది. వేటు పడితే మాత్రం ఉప ఎన్నిక జరగడం ఖాయం. అయితే ఓ నియోజకవర్గంలో బై ఎలక్షన్ వస్తే మాత్రం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రంగంలోకి దిగబోతున్నారనే చర్చ ఇప్పుడు జోరందుకుంది. పార్టీ క్యాడర్ సైతం కవిత పోటీ చేయాలని డిమాండ్ చేస్తోందట.అదే జరిగితే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కంటే..వారిద్దరి మధ్య జరిగే బై ఎలక్షన్ పోరు తెలంగాణ రాజకీయాలను మరింత హీటెక్కించడం ఖాయంగా కన్పిస్తోంది. ఇంతకీ అనర్హత వేటు లిస్టులో ఉన్న ఆ ఎమ్మెల్యే ఎవరు? ఎమ్మెల్సీ కవిత పోటీ చేస్తే సిట్టింగ్ సీటు దక్కుతుందా? ఇంతకీ కవిత పోటీకి దిగాలని కోరుతున్న ఆ నేత ఎవరు? వాచ్ దిస్ స్టోరీ.కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఇప్పుడు బై ఎలక్షన్ టెన్షన్ పట్టుకుంది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొత్తలో జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కండువాను మార్చేశారు. బీఆర్ఎస్ పార్టీకే కాదు..ఎమ్మెల్సీ కవితకు వీర విధేయుడిగా ఉన్న సంజయ్ కుమార్ పార్టీ మారుతాడని ఎవరూ ఊహించ లేదు. ఐతే ఎమ్మెల్యేల పార్టీ మార్పును సవాల్‌గా తీసుకున్న బీఆర్ఎస్ సుప్రీంకోర్టులో కేసు వేసింది. దీనిపై ప్రస్తుతం సుప్రీం ధర్మాసనం విచారిస్తోంది.దీంతో సంజయ్‌కు బై ఎలక్షన్ టెన్షన్ పట్టుకుందట. ఎందుకంటే ఓ



వైపు బీఆర్ఎస్ నుంచి విమర్శలు రోజురోజుకి తీవ్రతరం అవుతుంటే.. మరో వైపు కాంగ్రెస్ నాయకులు సంజయ్ రాకను ఇప్పటికీ బహిరంగంగానే వ్యతిరేకిస్తున్నారు.. అంతేకాదు జగిత్యాలలో మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి సంజయ్‌కి అస్సలు పొసగడంలేదనేది బహిరంగరహస్యం. అధిష్టానం ఇద్దరి మధ్య రాజీకుదర్చాలని ప్రయత్నించినా జీవన్ రెడ్డి మాత్రం వెనక్కి తగ్గడంలేదటఇలాంటి పరిస్థితుల్లో జగిత్యాలలో ఉప ఎన్నిక వస్తే పరిస్థితి ఏంటనే టెన్షన్‌లో సంజయ్ ఉన్నారని లోకల్ టాక్. 2014 ఎన్నికల్లో జగిత్యాల లో బీఆర్ఎస్ తరపున పోటీచేసిన సంజయ్..కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత 2018 ఎన్నికల్లో గెలిచారు. అయితే సంజయ్ గెలుపు కోసం కవిత అంత కష్టపడినా చివరకు సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరాడు.

దీంతో పార్టీ మారిన సంజయ్ ని ఓడించి రివేంజ్ తీసుకోవాలనుని కవిత భావిస్తున్నట్లు లోకల్ టాక్.సుప్రీంకోర్టు తీర్పుతో ఒకవేళ ఉప ఎన్నికలు వస్తే..జగిత్యాల నియోజకవర్గంలో తాను పాదయాత్ర చేసి కవితను గెలిపించుకుంటామని ఎమ్మెల్సీ రమణ చేసిన వాఖ్యలు ఇప్పుడు చర్చనీయంశంగా మారాయి. ఇప్పటికిప్పుడు ఉప ఎన్నిక వస్తే..జగిత్యాలలో కవిత, సంజయ్ ప్రత్యర్థులుగా నిలబడతారనే టాక్ విన్పిస్తోంది.అయితే సంజయ్ రాకను వ్యతిరేకించిన మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి?బై ఎలక్షన్లో సంజయ్ కి సపోర్ట్ చేస్తారా? లేదా అనేది ఆసక్తికరంగా మారనుంది. జీవన్ రెడ్డి గురించి తెలిసిన వారు మాత్రం ఖచ్చితంగా సపోర్ట్ చేయరంటూ ఓపెన్ గానే చెప్తేస్తున్నారంట. ఒకవేళ ఉప ఎన్నికల్లో జీవన్ రెడ్డి తనకే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తే మాత్రం సంజయ్ పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా మారే అవకాశం ఉంది.ఇదిలా ఉంటే జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ పార్టీ మారినా.. కవిత అనుచరులు, పార్టీ క్యాడర్ మాత్రం అలానే ఉన్నారు. జగిత్యాల అభ్యర్థిగా కవిత రంగంలోకి దిగితే వార్ వన్ సైడే అంటోంది గులాబీ దళం. నాడు సంజయ్ గెలుపు కోసముమ్మర ప్రచారం చేసిన కవిత? ఇప్పుడు తన గెలుపు కోసం ఏ రేంజ్ లో ప్రచారం చేస్తారో ఊహించుకోండి అంటున్నాయట పార్టీ శ్రేణులు. ఒకవేళ బై ఎలక్షన్స్ వస్తే జగిత్యాల జగడం రసవత్తరంగా మారనుంది

# సింగరేణి కొత్త చరిత్ర

**హైదరాబాద్ :** ఒడిశాలో సింగరేణి నైనీ బొగ్గు బ్లాక్ ప్రారంభమైంది. 13 దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలోకి సింగరేణి సంస్థ అడుగుపెట్టింది. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితమై బొగ్గు గనులు నిర్వహిస్తున్న సింగరేణి ఇప్పుడు నైనీ బొగ్గు బ్లాక్ ద్వారా ఇతర రాష్ట్రాల్లోకి అడుగుపెట్ట?నట్లు అయింది. ఇదోక ఒక చరిత్రాత్మక ఘట్టంగా అధికారులు పేర్కొన్నారు.2016 మే నెలలో ఈ గనిని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ సింగరేణికి కేటాయించింది. అన్ని రకాల అనుమతులు సాధించినప్పటికీ? తవ్వకం ప్రారంభించడానికి తొమ్మిదేళ్ళ సుదీర్ఘ కాలం నిరీక్షించాల్సి వచ్చింది. ఇటీవలే కాలంలో ప్రభుత్వం ఈ తవ్వకాల విషయంలో మరింత దృష్టి పెట్టడంతో లైన్ క్లియర్ అయిపోయింది.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో అధికారులు ఒడిశా రాష్ట్రంలో ప్రత్యేకంగా పర్యటించి.. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితోనూ, సంబంధిత అధికారులతోనూ సంప్రదింపులు జరిపారు. గని ప్రారంభానికి మార్గం సుగమం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ వల్ల సింగరేణికి అతిపెద్ద బొగ్గు బ్లాక్ లభించింది. తద్వారా వార్షిక అధికోత్పత్తి సాధనకు మార్గం సుగమమై సంస్థ ఆర్థిక పటిష్టతకు దోహదపడనుంది.సింగరేణి సంస్థ చరిత్రలో మొదటిసారి బయటి రాష్ట్రంలో బొగ్గు తవ్వకాలు ప్రారంభించడం అభినందనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దాదాపు 136 ఏళ్లుగా తవ్వకాలు సాగిస్తూ రాష్ట్రానికి వెలుగులు పంచుతున్న తెలంగాణ సింగరేణి? రాష్ట్రం బయట ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాకులో తవ్వకాలు ప్రారంభించి భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేసిందని పేర్కొన్నారు.సింగరేణి కోసం ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చొరవ వల్లే తొలిసారి దేశంలోని ఇతర రాష్ట్రంలోనూ



బొగ్గు గనిని ప్రారంభించడం సాధ్యమైందని వ్యాఖ్యానించారు. ఇది మా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. ఒడిశాలోని అంగుల్ జిల్లాలోని నైనీ గని ప్రారంభించడం ద్వారా సింగరేణి కొత్త శకానికి నాంది పలికిందని ముఖ్యమంత్రి ఒక సందేశంలో పేర్కొన్నారు.నైనీ బొగ్గు గనులకు అన్ని అనుమతులు సాధించి అందులో తవ్వకాలు ప్రారంభించిన చారిత్రక ఘట్టం సాకారం కావడం తెలంగాణ ప్రజలందరికీ గర్వకారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణకు మణిమకుటంగా, వేలాది కార్మిక కుటుంబాలకు జీవనాధానంగా నిలుస్తున్న సింగరేణి సంస్థ అభివృద్ధికి? విస్తరణకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి? సింగరేణి సంస్థకు అభినందనలు తెలియజేశారు.

# మామిడిని దెబ్బతీసిన అకాల వర్షాలు

**వరంగల్ :** ఉమ్మడి వరంగల్ జిల్లా మామిడి రైతులను అకాల వర్షాలు కోలుకోలేని దెబ్బ తీశాయి. వీచిన ఈదురుగాలులకు ఉమ్మడి జిల్లాలోని చాలా చోట్ల మామిడి కాయలు రాలిపోయాయి. పంట చేతికొచ్చే సమయంలో కాయలన్నీ నేలరాలడంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వందల ఎకరాల్లో మామిడి కాయలు నేలరాలగా.. అధికారులు పంట నష్టంపై వివరాలు సేకరించే పనిలో పడ్డారుమామిడి తోటలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో దాదాపు 34 వేల ఎకరాల్లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇందులో అత్యధికంగా మహబూబాబాద్ జిల్లాలోనే ఎక్కువ శాతం మామిడి తోటలు ఉన్నాయి. ఈ జిల్లాలో మొత్తంగా 14,560 ఎకరాల మేర మామిడి తోటలు ఉండగా, హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో 9,600, జనగామ జిల్లాలో 6,700, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 1,500, ములుగు జిల్లాలో 750 ఎకరాల పైగా మామిడి తోటలు విస్తరించి ఉన్నాయి. ఏటా పూత పూసింది మొదలు.. కాయలు కోతకు వచ్చే వరకు మామిడి రైతులు పెట్టుబడి రూపంలో రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. అయినా వాతావరణ పరిస్థితులు అనుకూలించక పూత రాలడం, అకాల వర్షాలు, వడగండ్ల వానలు దిగుబడిని చాలావరకు దెబ్బ తీస్తున్నాయి. ఫలితంగా ఏటా మామిడి రైతులకు నష్టాలే మిగులుతుండగా, ఈసారి కూడా పరిస్థితి అలాగే ఉందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం పెట్టుబడులు కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని వాపోతున్నారుఇప్పటికే మామిడి పంట్ల సీజన్ నడుస్తుండటంతో చాలా చోట్లా కాయలు కోతకు వచ్చాయి. ఈ క్రమంలోనే నాలుగైదు రోజుల కిందట ఉమ్మడి జిల్లాలోని మహబూబాబాద్, జనగామ, వరంగల్ జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో ప్రధానంగా కోతకు వచ్చిన మామిడి కాయలు రాలాయి. ఇదిలాఉంటే మంగళవారం అర్ధరాత్రి కురిసిన ఈదురుగాలుల వానకు నష్టం మరింత ఎక్కువైంది.



ప్రధానంగా మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలతో పాటు హనుమకొండ జిల్లాలోని పరకాల, నడికూడ, శాయంపేట మండలాల్లో కురిసిన వర్షానికి చాలాచోట్ల మామిడి పంటలు దెబ్బతిన్నాయి. చెట్లకు ఉన్న కాయలన్నీ నేలరాలడంతో అన్నదాతల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది.ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంగళవారం అర్ధరాత్రి వీచిన ఈదురు గాలులు, భారీ వర్షాలకు చాలా చోట్లా పంటలు దెబ్బతిన్నాయి. పరకాల, శాయంపేట, ఆత్మకూరు, నడికూడ మండలాల్లో నష్ట తీవ్రత ఎక్కువగా ఉంది. చాలా చోట్లా కోతకు వచ్చిన వరి నేలవాలగా, కల్లాల్లో ఆరబోసిన వడ్లు తడిసి ముద్దయ్యాయి. ఇక మొక్కజొన్న కూడా నేలవాలగా, మామిడి తోటల్లో చాలావరకు కాత నేలరాలి తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. కాగా పంట నష్టంపై నివేదిక తయారు చేసేందుకు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు ఫీల్డ్ విజిట్ చేస్తున్నారు. ఎక్కడెక్కడ.. ఏఏ పంటలు.. ఎంత మేర దెబ్బతిన్నాయో రిపోర్ట్ తయారు చేస్తున్నారు. నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని ఆఫీసర్లు చెబుతుండగా, నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నదాతలు వేడుకుంటున్నారు.

## సీనియర్ పత్రిక విలేకరి అనే వార్తకు రఫిక్ మియాకు ఎలాంటి సంబంధం లేదు

**అందోల్ నియోజకవర్గం రిపోర్టార్ గా నిజాన్ని రాశా**
**ఏ చర్చకు అయినా సిద్ధమే**
**సాక్ష్యాలతో మరి నిరూపిస్తా**
**దామోదర్ ను ఓడగొట్టడానికి పనిచేసిన ఫొటోలతో సహా**
**నా దగ్గర వున్నాయ్ నేను ఎప్పుడైనా చర్చకు సిద్ధం**



**అందోల్,ఏప్రిల్18(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకు నికి సీనియర్ పాత్రికేయులు అనే వార్త కథనంపై ఎలాంటి సంబం ధం లేదు.నేను కార్యకర్తలు చెప్పిన బాధలను విని నిజంగా దామోదర్ గెలుపుకు పని చేయని వారు గ్రూపులలో సార్ ఫొటో పక్కన పెట్టడంతో వారు ఇచ్చిన సాక్షాధారాలతో వార్త పెట్టడం జరిగింది.ఇందులో రఫిక్ అనే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునికి ఎలాంటి సంబంధం లేదు.ఏదైన ఉంటే సూర్యరేఖ జర్నలిస్ట్ శేఖర్ ని సాక్షాదారాలతో వార్త రాసిన గ్రామాలలో ఉన్న ప్రతి ఒక్క కార్యకర్త ఒగ్గు విట్టలు పెట్టిన బ్యానర్ పై ఫోటోను చూసి నాకు ఫోన్ ద్వారా చెప్పడం జరిగింది. కొంతమందికి అడగకుండానే వారి ఫోటోలు పెట్టడంతో వారు బ్లేడ్ తో వారి ఫోటోలను కట్ చేసుకుని వెళ్లిపోవడం జరిగింది కావున కాంగ్రెస్ పార్టీ మైనార్టీ యువ నాయకుడు రఫీక్ మియాకు వచ్చిన వార్తకు ఎలాంటి సంబంధం లేదు.ఏదైనా చర్చకు నేను సిద్ధంగా ఉన్నాను ప్రతి గ్రామ మండలములో ని కార్యకర్తలు అందరిని పిలుచు కొని అన్ని గ్రామాల వాళ్లు కూడా నిజమైన వార్త వేసావని సూర్యారేఖ పేపర్ కు వచ్చిన మ్యాటర్ ను చదివి పేపర్ కు అందులో పనీ చేస్తున్న రిపోర్టర్ అయిన నాకు మండలంలోని కార్యకర్తలు మేచ్చుకొని పేపర్ కు మంచి పేరు ప్రఖ్యాతలు రావటం జరిగింది.పేపర్ చైర్మన్ కు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## మేం బిసి మహనీయులను భుజాలపై మోస్తుంటే మీరు ఎస్సీ మహనీయులను పాదాల వద్ద పెట్టీ అవమానం చేస్తే ఊరుకునేది లేదు

**సాహసం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ముప్పారం ప్రకాశం**



**అందోల్,ఏప్రిల్18(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం బూత్కూర్లో బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానపరుస్తుంటే చూస్తూ ఊరుకోమని మేం బిసి మహనీయుల పోరాట చరిత్ర వారి ఆశయాలను భుజాలపై వేసుకుని ముందుకు తీసుకుపోతుంది మేమే అని సాహసం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ముప్పారం ప్రకాశం అన్నారు.సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలంలోని భూత్కూర్ గ్రామంలో ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరిగింది.ఈ కార్యక్రమం లో పాల్గొన్న ప్రకాశం మాట్లాడుతూ..ఈ దేశంలోని బహుజన మహనీయుల ఆశయాలను ముందుకు నడిపించాల్సిన బాధ్యత ఈ దేశ ప్రతి పౌరుడికి ఉందని,కానీ కేవలం ఎస్సీ కులాల ప్రజలే బీసీ మహనీయుల చరిత్రను ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు ప్రయత్నం చేస్తుంటే ఎస్సీ మహనీయులను అవమాన పరచడం సరైంది కాదన్నారు. ఈ దేశ ప్రజల కోసం పోరాటం చేసిన మహెూన్నతులు గౌతమబుద్ధుడు, సామ్రాట్ అశోకుడు,బసవేశ్వరుడు,ఛత్రపతి శివాజీ, సాహూ మహారాజ్, మహాత్మ జ్యోతిరావు పూలే,పెరియార్ రామస్వామి నాయకర్,నారాయణ గురు,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్,పండుగ సాయన్న ముదిరాజ్,చాకలి ఐలమ్మ,దొడ్డి కొమురయ్య,బాబు జగ్జీవన్ రామ్,కాన్షీరాం ఇలా ఎందరో మహానుభావులు సమ-సమాజ మార్పు కోసం వారి జీవితమే త్యాగం చేసిన మహెూన్నత వ్యక్తులు వారిని ఈ చరిత్ర తెలియని కొంత మంది బీసీలు మనువాదం చేతిలో కీలుబొమ్మలై బహుజన జాతుల మధ్య అంత రాలు సృష్టించే ప్రయత్నం చేస్తుంటే చూస్తూ ఊరుకోమని రాజ్యాంగానికి లోబడి ఉన్నాం కాబట్టే మీ ఆగడాలు పెరిగిపోతున్నాయని తక్షణం బహు జన వర్గాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చర్యలు మానుకోవాలి హెచ్చరించా రు.ఈ కార్యక్రమంలో హెూప్ న్యూరో హాస్పిటల్ యజమాని డాక్టర్ కృష్ణ మూర్తి,డిక్కీ నాయకులు రాహుల్ కిరణ్,ప్రముఖ న్యాయవాది మాతంగి చిరంజీవి,కేవిపిఎస్ మాణిక్యం మాల మహానాడు అధ్యక్షులు అందోల్ మల్లేశం,నాయకులు ముప్పారం పద్మారావు,తంపులూరి రమేష్, పల్లే కిరణ్ కుమార్ బి.హరీష్, ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చెప్తే అర్థం కాదా? వాడితో నన్ను కలుపుతావేంటి? సిగ్గుగా లేదా? నటి ఫైర్



బాలీవుడ్ నటి అమృత అరోరా సోదరి, నటి ప్రీతిక రావు ఓ నెటిజన్‌పై భగ్గుమంది. వద్దంటున్నా వినకుండా నటుడు హర్షద్ అరోరాతో కలిసున్న వీడియోను పదేపదే షేర్ చేయడంపై అసహనం వ్యక్తం చేసింది. ఒకసారి చెప్తే అర్థం కాదా? అంటూ విరుచుకుపడింది. హర్షద్ అరోరా, ప్రతీక రావు బెయింటెహా సీరియల్‌లో కలిసి నటించారు. అందులోని సీన్లను ఓ అభిమాని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు. అవి ప్రీతికకు నచ్చలేదు. వాటిని తీసేయమని కోరింది. దీంతో సదరు అభిమాని.. పదేళ్ల క్రితం మీరు అతడితో కలిసి నటించినప్పుడు లేని బాధ ఇప్పుడెందుకు? అని ప్రశ్నించాడు.

**బుర్ర లేదా? చెప్తే అర్థం కాదా?**

అందుకామె.. ఓరి నీ తెలివితక్కువవాడా.. నీకేం చెప్పినా అర్థం కాదు. కొన్ని సన్నివేశాలు సడన్‌గా చెప్పి చేయమంటారు. అందుకే నేను టీవీలో అలాంటి సీన్లలో నటించాను. అంతమాత్రానికి ఆ సీన్ వీడియోలను పదేపదే షేర్ చేయాల్సిన అవసరం ఏంటి? నిన్ను చూస్తే సిగ్గుగా ఉంది. ఇండస్ట్రీలో కొత్తగా ఎవరొస్తే వారితో పడక పంచుకునే వ్యక్తి తను.. అలాంటివాడితో కలిసి నటించిన వీడియోలు పోస్ట్ చేయొద్దని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవే.. నా మనసుకు నచ్చని పని చేస్తున్నావు. అందుకు కర్మ అనుభవిస్తావ్. బెయింటెహా సీరియల్‌లో 95 శాతం వరకు సాధారణ సీన్లే ఉంటాయి. కేవలం 5 శాతం మాత్రమే ఎక్కువ సాన్నిహిత్యంతో ఉన్న సన్నివేశాలున్నాయి. నా మాట లెక్క చేయకుండా వాటిని షేర్ చేస్తూనే ఉన్నావ్.. ఇంతకింతా అనుభవిస్తావ్ అని శపించింది. ఈ చాటింగ్‌కు సంబంధించిన స్క్రీన్‌షాట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బెయింటెహా సీరియల్ 2013లో ప్రసారమైంది. ఇందులో ప్రీతిక- హర్షద్ జంటగా నటించారు. అప్పట్లో ఈ ధారావాహిక విజయవంతంగా కొనసాగింది. తర్వాత ప్రీతిక.. లవ్ కా హై ఇంతేజార్, లాల్ ఇష్క్ వంటి సీరియల్స్ చేసింది.

# నెల తిరగకుండానే ఓటీటీలో రిలీజైన తెలుగు మూవీ.. ఎక్కడంటే?



వాహనానికి కూడా జీవితం ఉంటే ఎలా ఉంటుంది? అన్న ఆలోచనలో నుంచి పుట్టిందే టుక్ టుక్ మూవీ హర్ష రోషన్ కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు, నిహాల్ కోదాటి, తెలుగమ్మాయి శాన్వీ మేఘన ప్రధాన పాత్రల్లో నటించారు. పూరీ జగన్నాథ్ దగ్గర రచయితగా పని చేసిన సుప్రీత్ కృష్ణ దర్శకత్వం వహించారు. ఆర్‌వైజీ సినిమాస్ పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీ వరుణ్, శ్రీ రాములరెడ్డి నిర్మించారు.

గత నెలలో థియేటర్లలో.. ఇప్పుడు ఓటీటీలో

మార్చి 21న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హర్ష రోషన్ హీరోగా నటించిన కోర్ట్ ఘన విజయం సాధించడంతో ఆ ప్రభావం ఈ సినిమాపై కూడా ఉంటుందనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయం రాబట్టుకోలేకపోయింది. అయితే నటీనటుల పర్ఫామెన్స్‌కు మాత్రం మంచి మార్కులు పడ్డాయి. తాజాగా ఈ సినిమా నెల తిరగకుండానే ఓటీటీలోకి వచ్చేసింది. ఎటువంటి ముందస్తు ప్రకటన లేకుండా సైలెంట్‌గా ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమ్ అవుతోంది.

**కథేంటంటే?**


ముగ్గురు టీనేజ్ కుర్రాళ్లు (హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు) డబ్బు కోసం వినాయకుడి విగ్రహం పెట్టి వినాయకచవితి చేస్తారు. వినాయక నిమజ్జనానికి బండి దొరకకపోవడంతో ఓ పాత స్కూటర్‌ను తెచ్చుకుని ముగ్గురూ కూర్చునే టుక్ టుక్ బండిలా తయారు చేస్తారు. ఆ బండిలోనే వినాయకుడి నిమజ్జనం ఊరేగింపు చేస్తారు. ఆ తెల్లవారు నుంచి ఆ బండి దానంతటదే ఆన్ అవుతుంది. తిరుగుతుంది. దీంతో ఆ స్కూటర్‌లో దేవుడు ఉన్నాడని భావిస్తారు. మరి నిజంగానే అందులోకి దేవుడు ప్రవేశించాడా? లేక ఆత్మనా? అసలు ఆ ఆత్మ ఎవరిది? ఆ స్కూటర్‌ను ఏం చేశారు? అనేది తెలియాలంటే ఓటీటీలో సినిమా చూడాల్సిందే!



# ‘కేసరి 2’ ఇంట్రో మిస్ అవ్వకండి..

## అభిమానులకు అక్షయ్ రిక్వెస్ట్

బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ‘కేసరి చాప్టర్ 2’ అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ జలియన్ వాలాబాగ్ అనేది ట్యాగ్‌లైన్. మాధవన్, రెజీనా కసాండ్రా, అనన్య పాండే కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు కరణ్ సింగ్ త్యాగీ దర్శకత్వం వహిస్తుండగా.. ధర్మ ప్రొడక్షన్ బ్యానర్‌పై కరణ్ జోహార్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. సమ్మర్ కానుకగా ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమాకు సంబంధించి అభిమానులకు ఒక రిక్వెస్ట్ చేశాడు అక్షయ్ కుమార్. ఈ సినిమా చూసేవారు ఇంట్రో మిస్ అవ్వకండంటూ తెలిపాడు. ఈ సినిమా చూడటానికి వచ్చే వారందరికీ నా విజ్ఞప్తి ఏమిటంటే.. దయచేసి ‘కేసరి 2’ ఇంట్రో మిస్ అవ్వకండి. ఈ సినిమాలోని మొదటి 10 నిమిషాలు చాలా ముఖ్యమైనవి. మీ కెమెరా ద్వారా ఇది ప్రతి ఒక్కరికీ చేరుతుందని నాకు నమ్మకం ఉంది. ఈ సినిమా చూడాలని నిర్ణయించుకున్నవారు ఆలస్యంగా రాకూడదని తెలుసుకోవాలి. సరైన సమయంలో రావాలి. ఈ సినిమా యొక్క కథ ఆ 10 నిమిషాలు నుంచే ప్రారంభమవుతుందంటూ అక్షయ్ చెప్పుకోచ్చాడు.



# ఉత్తరాఖండ్‌లో నా పేరుతో గుడి ఉంది

## ఊర్వశీ రౌతేలా

బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా మరోసారి తన వ్యాఖ్యలతో ఆన్‌లైన్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ‘డాకు మహారాజ్’ సినిమాతో నవ్వులపాలైన ఈ నటి, ఇప్పుడు నమ్మశక్యం కాని మరో వాదనను తెరపైకి తెచ్చింది. సన్నీ డియోల్, రణదీప్ హుడా నటించిన ‘జాట్’ సినిమాలో ఒక ఐటమ్ సాంగ్ చేసిన ఊర్వశి, తాజాగా తన పేరుతో ఉత్తరాఖండ్‌లో ఒక గుడి ఉందని, ఇప్పుడు దక్షిణ భారతదేశంలో కూడా తన పేరుతో ఒక గుడిని నిర్మించాలని కోరుకుంటున్నట్లు చెప్పింది. ఉత్తరాఖండ్‌లో నా పేరుతో టెంపుల్ ఉంది. మీరు బద్రీనాథ్ టెంపుల్‌కి వెళ్లినప్పుడు, సరిగ్గా దాని పక్కనే అది మీకు కనిపిస్తుంది. ప్రజలు ఆ గుడిలో ప్రార్థనలు చేస్తారని, ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థులు కూడా తనను ప్రార్థిస్తారని అలాగే తన ఫోటోలకు పూలమాలలు వేసి ‘దండమమాయి’ అని కొలుస్తారని ఊర్వశి చెప్పింది. నా కోరిక ఏమిటంటే.. గత ఒకటిన్నర సంవత్సరాల వ్యవధిలో మెగాస్టార్ చిరంజీవితో పాటు పవన్ కళ్యాణ్, బాలకృష్ణలతో కలిసి నటించాను. వారికి దక్షిణాదిలో గుళ్లు ఉన్నట్లే.. నా అభిమానుల కోసం కూడా దక్షిణ భారతంలో గుడి ఉండాలని నా కోరిక అని ఊర్వశి చెప్పుకోచ్చింది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,